ANDHRA JYOTI, Vijayawada. Regd No 375 ఉదయం ★★ Telephone: 1346

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

12044 2

సంవుటి 4 :: సంచిక 116 | విజయవాడ, అక్టోబర్ 26, 1963 శనివారం | 6 పేజీలు :: 7 నయాపైసలు

చందారేట్లు

	వింబోర్వారా	పోస్టువారా
	రు. పై.	రు. పై.
సంవత్సరానికి	28.00	31.00
ఆరు మాసాలకు	14.00	15.50
మూడు మాసాలకు	7.00	7.90
ఒక మాసానికి	2.40	2.65

వెయ్యి లేనట్లు మేనేజర్ -
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334. విజయవాడ-2

విజయదశమి పండుగకు అన్ని కేంద్రములలో
ప్రత్యేక ప్రదర్శనములు
రాజ్యం పిక్చర్స్‌వారి నర్తనశాల
విజయవాడ - శ్రీ మారుతి సినిమాలో
26-10-63 శనివారం 4 ఆటలు - ఉ॥ 9-00, 2-00, 6-00, 9-30
27-10-63 ఆదివారం 5 ఆటలు - ఉ॥ 9-00, 12-00, 3-00, 6-00
రా॥ 9-30

450 కోట్లతో రాష్ట్రానికి నాలుగవ పంచవర్ష ప్రణాళిక

ప్రతిపాదనలను స్థూలంగా రూపొందించడానికి 14 బృందాల ఏర్పాటుకు మంత్రివర్గం నిర్ణయం

గ్రామీణ పథకాలను సమితులు, పరిషత్తులు సిద్ధం చేయగలవని అధికార ప్రతినిధి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబర్ 25—

నాలుగవ పంచవర్ష ప్రణాళిక ముసాయిదాను సిద్ధంచేయడానికి 14 పరిశీలక బృందాలను నియమించాలని ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నేడు నిశ్చయించింది.

ఈ కొత్త ప్రణాళిక పెట్టుబడి దాదాపు 450 కోట్ల రూపాయలవరకు వుండగలదని భావిస్తున్నారు.

అధికారులతో ఏర్పాటు చేయనున్న ఈ బృందాలు తమ ముసాయిదా ప్రతిపాదనలను ఆమోదంకొరకు రాష్ట్ర ప్రణాళిక సలహా సంఘానికి సమర్పించగలవు.

గ్రామీణ పథకాలకు పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులు రూపొందించడం నాలుగవ ప్రణాళిక విశేషం కాగలదని అధికార ప్రతినిధి ఒకరు నేడు పత్రికా విలేకరులకు తెలియజేశారు.

ఈ పదునాలుగు ప్రత్యేక బృందాలు పరిశీలించనున్న విషయాలు ఇవి: అర్థికపు ఒత్తిళ్లు, వ్యవసాయం, మేజర్ ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి, ఆయకట్టు అభివృద్ధి, పరిశ్రమలు, వైద్యం, ఆరోగ్యం, పట్టణాభివృద్ధి, రోడ్లు, రవాణా, ప్రచారం, యాత్రాభివృద్ధి, పంచాయతీరాజ్యం, సాంఘిక సంక్షేమం, అంగబల వినియోగం.

నాలుగవ ప్రణాళిక పథకాలను సిద్ధం చేయడానికి విద్యాశాఖలో ఈ వరకే ప్రత్యేక సంఘాన్ని ఏర్పాటు చేశారు.

ప్రయివేటు, సెకండరీ విద్యాపథకాలను జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితులు తయారు చేయగలవని, మంచినీటి సప్లయి, పంచాయతీల ఒత్తిళ్ల అభివృద్ధి, ఇతరగ్రామీణ అభివృద్ధి పథకాలను కూడా సమితులు నిర్వహించగలవని ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశారు.

రాష్ట్ర ప్రణాళికను సెక్రటేరియట్ అధికారులు రూపొందిస్తారని ఆయన అన్నారు.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, ప్రస్తుతానికి రాష్ట్ర ప్రణాళిక సంస్థను (స్టేట్ ప్లానింగ్ బోర్డు) ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను విరమించడానికి ప్రభుత్వం నిశ్చయించిందని, ప్రణాళిక వ్యవహారాలను నిర్వహించడానికి ఈ వరకే ప్రత్యేక శాఖను ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు.

సాంకేతిక సంఘం వారు సూచించిన తెలుగు టైప్‌రైటర్ కీ బోర్డును ఆమోదించడానికి రాష్ట్ర మంత్రివర్గం నేడు నిర్ణయించింది.

పరీక్షార్థం కొన్ని టైప్‌రైటర్లను ఉత్పత్తి చేయాలని కూడా నిశ్చయించారు.

ప్రణాళిక శాఖలో రిటైర్డు అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీ ఆర్. రామచంద్రరావుతో కూడిన ఇంక్వి కల్ కమిటీవారు రెజిస్టేటివ్ అసెంబ్లీ చీఫ్‌రిపోర్టర్ శ్రీ బ్రహ్మానందం రూపొందించిన కీబోర్డును ఆమోదించారని, దాంలో 46 కీస్ కాక అదనంగా రెండు షిఫ్ట్‌కీస్ వున్నవని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు పత్రికా విలేకరులకు తెలియజేశారు.

తెలుగు టైప్‌రైటర్‌లను ఉత్పత్తి చేయడానికి త్వరలోనే టెండర్లను ప్రభుత్వం కోరగలదని తెలుస్తున్నది.

ఫిలిం పరిశ్రమకు ప్రభుత్వ సహాయం సమస్య

రాష్ట్రంలో తమ చిత్రాల నిర్మాణాన్ని ప్రోత్సహించే నిమిత్తం ఫిలిం పరిశ్రమకు సహాయంచేసే సమస్యను మంత్రివర్గం ఉపసంఘం త్వరలోనే పరిశీలించగలదని ప్రభుత్వ ప్రతినిధి తెలిపారు.

ఈ ఉప సంఘంలో అర్థిక, ప్రణాళికా సమాచార శాఖల మంత్రులు సభ్యులుగా వున్నారు. ఈ ఉప సంఘం సమావేశం త్వరలోనే జరుగుతుంది. ఈ ఉపసంఘం వారు సమాచార, ప్రచారశాఖ డైరెక్టర్ రూపొందించిన ముసాయిదా ప్రతిపాదనలను పరిశీలిస్తారు.



రేడియో, సమాచార మంత్రిత్వ శాఖవారు ఏర్పాటుచేసిన "జాతీయ సన్నద్ధత" (ది నేషన్ ప్రిపేర్స్) ప్రదర్శనానికి ప్రధాని నెహ్రూ మొన్న 20 వ తేదీన ప్రారంభోత్సవం చేసి, రక్షణమంత్రి శ్రీ చవాన్‌తో ప్రదర్శనాన్ని తిలకిస్తున్న దృశ్యం

భారత ప్రధాన న్యాయమూర్తిగా నియమితులైన శ్రీ పి. బి. గజేంద్ర గడ్కార్

కాశ్మీర్ ముస్లిం కాన్ఫరెన్స్ విజ్ఞప్తికి పూర్తి నిరాదరణ

రావల్పిండి, అక్టోబరు 25—"ఇండియా దురాక్రమణ వాంఛకు" నిరసనగా పాకిస్తాన్ అంతటా హర్తాళ్ చేయాలని కాశ్మీర్ ముస్లిం మహాసభ చేసిన విజ్ఞప్తిని పాకిస్తాన్‌లో ఎవరూ లక్ష్యపెట్టలేదు.

రావల్పిండి పట్టణంలో వ్యాపారం జరిగే ప్రధానమైన ప్రాంతాలలో - రాజాబజార్, వర్దార్ బజార్ - ఒక్క దుకాణంగాని వ్యాపార కేంద్రంగాని హర్తాళ్‌ను పాటించలేదు. అదేవిధంగా పాకిస్తాన్‌లో ఏ పట్టణంలోను హర్తాళ్ జరిగినట్టు వార్తలు చేరలేదు.

రెండు సంవత్సరాల క్రితం పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో పరిపాలనను నిర్వహించిన ముస్లిం మహాసభ ప్రస్తుతం ప్రతిపక్షంగా వ్యవహరిస్తున్నది.

ఇబర్‌పూర్‌లో ఈ నెల 28 నుంచి నవంబర్ అయిదవ తేదీ వరకు జరగనున్న మహిళల హాకీ పోటీలలో కేరళకూడా పాల్గొంటుందని తిరువేంద్రం వార్త.

కేంద్ర మంత్రిత్వ శాఖల పునర్నిర్మాణం

శాస్త్రీయ పరిశోధనకు ప్రత్యేకంగా మంత్రిని నియమించడానికి ఆలోచన

విస్తృతమైన రేడియో, సమాచార శాఖను శ్రీ సంజీవయ్యకు అప్పగించవచ్చునని భావన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) న్యూఢిల్లీ, అక్టోబర్ 25—

శాస్త్రీయ పరిశోధన కార్యక్రమాల నిర్వహణకు కేంద్ర ప్రభుత్వంలో ఒకే మంత్రిత్వశాఖను ఏర్పాటుచేయాలని కార్యదర్శుల కమిటీ సిఫారసు చేసినట్టు తెలుస్తున్నది.

సాంస్కృతిక వ్యవహారాల నిర్వహణ బాధ్యతను రేడియో, సమాచారశాఖ మంత్రికి అప్పగించాలని కూడా ఈ కమిటీ వారు సూచించినట్టు తెలుస్తున్నది.

విస్తృతమైన రేడియో, సమాచార శాఖ మంత్రిగా శ్రీ సంజీవయ్య నియమితులు కాగలరని ఇక్కడ కొన్నివర్గాలు భావిస్తున్నాయి.

విస్తృతమైన రేడియో, సమాచార కార్యక్రమాలలో ఏది తనకు సమ్మతమో తెలియజేయవలసిందిగా శ్రీ సంజీవయ్యను కోరినట్టు మరికొన్నివర్గాలు తెలియజేశాయి.

మంత్రివర్గ విస్తరణ విషయమై తన సహచరులతో ప్రధాని నెహ్రూ చర్చలు జరుపుతున్నారు.

ఈ విషయాన్ని గురించి త్వరలోనే ప్రకటన వెలువడగలదని భావిస్తున్నారు.

విజయవాడ, ఏలూరు సెక్షన్‌లో రైళ్ళు

సరాసరి రాకపోకల పునరుద్ధరణ

విజయవాడ, అక్టోబర్ 25—విజయవాడ ఏలూరు, సెక్షన్‌లో రైళ్ళ సరాసరి రాకపోకలు నేటి వుదయం నుంచి పునరుద్ధరించారు. అధిక వర్షాలవల్ల ఏలూరు, నూజివీడు స్టేషన్‌లమధ్య రైలు మార్గానికి గండ్లు పడినందున రైళ్ళ సరాసరి రాకపోకలకు 24 గంటలపాటు అంతరాయం కలిగింది.

కలకత్తా వెళ్ళే మద్రాస్ - హౌరా మెయిల్ నేటి వుదయం మెయిన్ లైన్ మీదుగానే వెళ్ళింది. గండ్లు మూలంగా 24 గంటలపాటు రైళ్ళను నిలదవోలు, భీమవరం, గుడివాడల మీదుగా మళ్ళించారు.

అయితే, తుని - వాల్తేరు మధ్య గండ్లు మూలంగా రైళ్లు తునిలో నిలిచిపోతున్నట్లు ఇక్కడ రైల్వే అధికారులకు అందిన సమాచారం ద్వారా తెలుస్తున్నది. ఆ ప్రాంతంలో ఇక వర్షాలు కురియకపోతే, రైళ్ళు మామూలు రాకపోకలు నేటి మధ్యాహ్నం నుంచి పునరుద్ధరించ జరగలవని భావించబడుతున్నది.

విన్న విజయవాడ - ఏలూరు సెక్షన్‌లోని స్టేషన్లకు ప్రయాణించడానికి టికెట్లు కొనుక్కొన్న ప్రయాణికులు, రైళ్ళు మళ్ళింపుతో నిరాశ చెందారు. వారికి టికెట్ సొమ్ము పూర్తి వాపసు చేయడానికి రైల్వే అధికారులు ఏర్పాటు చేశారు.

కృష్ణాజిల్లాలో లక్షలాది ఎకరాలలో సస్యం వరదపాలు

నష్టం అంచనాలను సిద్ధంచేయవలసిందిగా రెవిన్యూ అధికారులకు కలెక్టర్ ఆదేశం

(ఆంధ్రజ్యోతి" విలేకరి) ఐందరు, అక్టోబర్ 25—

ఈ వారంలో కురిసిన భారీ వర్షాలవల్ల కృష్ణా జిల్లాలో పరిపంటకు అపార నష్టం సంభవించింది.

పంట నష్టాలను అంచనా వేయవలసినదిగాను, చెరువుల కట్టల పరిరక్షణకు తక్షణ చర్యలు గైకొనవలసినదిగాను జిల్లా కలెక్టర్ రెవిన్యూ, పి. డబ్ల్యు. డి. అధికారులకు ఆదేశాలు పంపారు.

ఐందరు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, దివి, గన్నవరం తాలూకాలలో దెల్లా ప్రాంతాలలోని వరిపంటలు, జగ్గయ్యపేట నందిగామ, తిరువూరు, నూజివీడు తాలూకాలలోని మెట్ట, వల్లపు ప్రాంతాలలోని వరిపైరులకు అపారమైన నష్టం సంభవించినది.

ఈ వర్షాలవల్ల బుడమేరు, తమ్మిలేరు రామిలేరు, రంబాయ డ్రైను, పోలరాజు డ్రైను, పెసలంక డ్రైను, పెదకొమ్మిలేరు డ్రైను మొదలగునవి ఉధృతంగా పెరిగి గండ్లు ఒరుచుకొని స్వేచ్ఛగా ప్రవహించడం వల్ల ఆ ప్రాంతమంతా జలమయమై పంటలన్నీ కొట్టుకు పోయినవి. కొన్ని ప్రాంతాలలో కోతలు పూర్తి అయి పనమీద వున్న వరిపంట నీటిలో తేలిపోయింది. మరి కొన్నిచోట్ల పంట కళ్ళిపోయింది.

మురుగు కాల్వలు మరింత ఉధృతంగా పారే హడావిడి కానవస్తున్నాయి.

ముఖ్యంగా బుడమేరు వరద కృష్ణా జిల్లా రెవిన్యూ శాఖ వారు పంట నష్టం అంచనాలు సిద్ధం చేయవలసిందిగాను, గండ్లు పడిన చెరువులలోని నీరుబొరలి నష్టం జరగకుండా కట్టలు కట్టి తక్షణమే రక్షణ కార్యలు తీసుకోవలసిందిగా పి. డబ్ల్యు. డి. వారికి కలెక్టర్ ఆదేశాలు పంపారు.

శ్రీ అబ్దుల్ వహాబ్

వాక్ఫ్‌బోర్డు కార్యదర్శిగా నియామకం

హైదరాబాద్, అక్టోబర్ 25—నాగార్జున సాగర్ ప్రాజెక్టు డిప్యూటి కలెక్టర్ శ్రీ అబ్దుల్ వహాబ్‌ను వాక్ఫ్‌బోర్డు కార్యదర్శిగా ప్రభుత్వం నియమించింది. వీరు నూజి ఈ పదవిలో రెండు సంవత్సరాలు వుంటారు.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ

జనరల్ కౌన్సిల్ పునర్నిర్మాణం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, అక్టోబర్ 25 — ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ జనరల్ కౌన్సిల్ సభ్యులుగా ఈ క్రింది 22 మంది వ్యక్తులను రాష్ట్ర ప్రభుత్వం నియమించినట్టు తెలియవచ్చింది. జనరల్ కౌన్సిల్ పునర్వ్యవస్థీకరణ తేదీ నుంచి మూడు సంవత్సరాలపాటు వీరికి సభ్యత్వం వుంటుంది.

22 మందిసభ్యుల పేర్లు: డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి, శ్రీమతి ఊబుకూరి లక్ష్మీకాంతమ్మ, శ్రీమతి నాయని కృష్ణకుమారి, శ్రీయుతులు విశ్వనాథ సత్యనారాయణ రాయప్రోలు సుబ్బారావు, దివాకర్ల వెంకటావధాని, అబ్బూరి రామకృష్ణారావు, సి. నారాయణరెడ్డి, నార్ల వెంకటేశ్వరరావు, దేవులపల్లి రామానుజరావు, గడియారం వెంకట శేషశాస్త్రి, గుర్రం జాషువ, తాపీ ధర్మారావు దాశరథి కృష్ణమాచార్యులు, టి. శివశంకర స్వామి, రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మ, బోయి భీమన్న, విద్వాన్ విశ్వం, ఎ. రమేష్ చౌదరి (మ. దాసు) ఎ. ఎన్. రామన్, ఎం. శేషాచలపతి, వెంకటాపు (మద్రాసు యూనివర్సిటి తెలుగుశాఖ అధిపతి)

వీరిలోనుంచి వ్యక్తిగత హోదాలో నియమించినట్టు తెలుస్తున్నది.

విద్యాశాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ ఎల్. ఎన్. గుప్తా, విద్యాశాఖ ఆర్థికసలహాదారుడు శ్రీ సయ్యద్ నవాజిష్ హుస్సేన్ రజ్వీలను కూడా రాష్ట్ర ప్రభుత్వం కౌన్సిల్ సభ్యులుగా నియమించినట్టు తెలుస్తున్నది.

ఉర్దూ, తెలుగు భాషల ప్రతినిధులుగా కానున్న మండలి సభ్యుడు శ్రీ మఖ్దూమ్ మొహియుద్దీన్, శ్రీ కండవల్లి లక్ష్మీరంజనంగార్లను కూడా కౌన్సిల్‌లో నియమించారు.

ఇండియా పర్యటనకు జోర్డాన్ రాజు అంగీకారం

న్యూఢిల్లి, అక్టోబరు 25—ఇండియాలో పర్యటించవలసిందిగా రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ పంపిన ఆహ్వానాన్ని జోర్డాన్ రాజు హుస్సేన్ అంగీకరించారు.

జోర్డాన్ రాజు హుస్సేన్ డిసెంబర్ మొదటి 15 రోజులలో ఇండియాకో పర్యటిస్తారు.

ఆరోగ్య మంత్రి శ్రీ ఎం పి. గోవిందన్ నాయర్ అధ్యక్షుడుగా రాష్ట్ర ఆరోగ్య విద్యా మండలిని కేరళ ప్రభుత్వం ఏర్పాటు చేసినట్టు తిరువేంద్రం వార్త.

బెన్ బెల్లాతో చర్చలకు హసన్ అంగీకారం

త్వరలో వీరిద్దరు లిబియాలో సమావేశం కాగలరని ఇథియోపియా చక్రవర్తి ప్రకటన

మొరాకో, అక్టోబర్ 25—

సరిహద్దు వివాదాన్ని పరిష్కరించుకొనే నిమిత్తం అల్జీరియా ప్రెసిడెంట్ అహమ్మద్ బెన్ బెల్లాను ముందుగా ఎట్టి షరతులు లేకుండా కలుసుకొనడానికి తాను సిద్ధంగా వున్నానని మొరాకో రాజు హసన్ ప్రకటించారు.

ఆయన ఇక్కడ ఒక పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ హసీబెడా, టిండ్‌జాబ్ స్థావరాలు ఇప్పటికీ తమ ఆధీనంలో కలవని చెప్పారు.

పోరాటానికి వ్యక్తిచెప్పే నిమిత్తం ఎట్టి కాంతియుత విధానాలను అవలంబించడానికైనా తాను సిద్ధంగానే వున్నానని ఆయన అన్నారు.

అల్జీరియన్-మొరాకన్ సమస్యను పరిశీలించే నిమిత్తం మొరాకో, టునీషియా, అల్జీరియా, లిబియా, ఈజిప్టు నాయకుల సమావేశం జరగాలని సూచిస్తూ ప్రెసిడెంట్ నాసర్ తన కొక లేఖ పంపారని ఆయన చెప్పారు.

మొరాకోతో ఈ వివాదం రాకపూర్వం తమను బేషరతుగా బలపరచివలసిందిగా మొరాకోను అల్జీరియా కోరిందని ఆయన అన్నారు. అల్జీరియా స్వాతంత్ర్య పోరాటం కాలంలో రష్యన్ సామగ్రి తమ భూభాగం మీదుగా వెళ్ళడానికి మొరాకో అనుమతించినదని ఆయన అన్నారు.

ఫ్రెంచి పాలకులతో అల్జీరియా పోరాటాన్ని సాగిస్తున్న కాలంలో రష్యానుంచి అపారమైన యుద్ధ సామగ్రి మొరాకో మీదుగా అల్జీరియా చేరిందని రాజు హసన్ చెప్పారు.

రష్యాలో నిర్మింపబడిన హెలికాప్టర్లు వినియోగించడంలో అల్జీరియా వైమానికులకు రష్యన్‌లు శిక్షణ గరిపారని కూడా ఆయన చెప్పారు.

అరబ్ లీగ్ సూచనకు మొరాకో తిరస్కృతి

సరిహద్దు సంఘర్షణలు ప్రారంభం కాక ముందువున్న స్థావరాలకు ఉభయ సైన్యాలు తమ సేనలను ఉపసంహరించుకోవాలని అరబ్ లీగ్ చేసిన సూచనను మొరాకో ప్రభుత్వం నిన్న అధికారయుతంగా త్రోసిపుచ్చింది.

అల్జీరియా ప్రభుత్వం ప్రకటన

హసీ బెడా స్థావరాన్ని మొన్నరాత్రి తమ సేనలు తిరిగి స్వాధీనం చేసుకొన్నవని అల్జీరియా జాతీయ సైన్యం ప్రతినిధి ఒకరు హసీ బెడాలో ప్రకటించారు.

అల్జీరియా సేనలు నిన్న మొరాకో స్థావరంపై గట్టి దాడిచేసినవని, ఈ పోరాటం సందర్భంలో ముగ్గురు సైనికులు గాయపడినారని ఆ ప్రతినిధి తెలియజేశారు.

టిండ్‌జాబ్ స్థావరాన్ని తిరిగి స్వాధీనం పడచుకొనే నిమిత్తం పోరాటం కొనసాగుతున్నదని కూడా ఆయన చెప్పారు.

మొరాకో సరిహద్దు పొడవునా సహారాలో పోరాటం కొనసాగుతున్నదని అల్జీరియా అధికార వార్తా సంస్థ నిన్న తెలియజేసింది.

ప్రెసిడెంట్ నాసర్‌పై మొరాకో ఆరోపణ

అల్జీరియాలోని "కీలుబొమ్మ ప్రభుత్వాన్ని" సాదరంగా చేసుకొని ఉత్తర ఆఫ్రికాలో తన ఆధిక్యతను, నియంతృత్వాన్ని నెలకొల్పుకొనడానికి ప్రెసిడెంట్ నాసర్ యత్నిస్తున్నారని మొరాకో రేడియో నిన్న ఆరోపించింది.

ఎమెన్‌కు సంబంధించినట్టుగానే ప్రెసిడెంట్ నాసర్ తన సైనికులను, ఉద్యోగులను అల్జీరియా పంపారని ఆ రేడియో విమర్శించింది. అల్జీరియన్ నాయకులను ఉత్తర ఆఫ్రికా అనే చదరంగం బల్లపై పావులుగా పరిగణిస్తున్నారని ఆ రేడియో విమర్శించింది.

మొరాకోతో పోరాటంలో అల్జీరియా ప్రభుత్వానికి తిరుగుబాటుదార్ల మద్దతు

మొరాకోలో జరుగుతున్న పోరాటంలో ప్రభుత్వానికి తోడ్పడగలమని కర్నల్ ఎల్ హాజ్ నాయకత్వంగల కబీలియా తిరుగుబాటుదార్లు అంగీకరించారని బెన్ బెల్లా నిన్న అల్జీర్స్‌లో తెలియజేశారు.

రేపటినుంచి ఎల్ హాజ్, అతని అనుచరులు యుద్ధరంగంలో వుండగలరని ఆయన వెల్లడించారు.

హసీబెడా, టిండ్‌జాబ్ ప్రాంతాలలో పోరాటం జరుగుతున్న సమయంలో ఈ ప్రకటన వెలువడింది.

మొరాకోకు ఫ్రెంచి సేనల తోడ్పాటు

మొరాకోలో వున్న ఫ్రెంచి సేనలు అల్జీరియాపై పోరాటానికి రంగంలోకి దింపుతున్నట్టు అల్జీరియా న్యాయశాఖ మంత్రి ఇస్మాయిల్ మహమ్మద్ హాదీ నిన్న కయిరోలో పత్రికల వారితో చెప్పారు.

అల్జీరియాపై మొరాకో దాడిలో ఫ్రెంచి సేనలు జోక్యం చేసుకొనడానికి అవకాశం కలిగిందని ఆయన అన్నారు.

[మిగతా 2 వ పేజీలో]

1963 అక్టోబర్ 26 శనివారం
శ్రీశోభకృత్తునామ సంవత్సర
నిజ ఆశ్వయుజ శుద్ధ నవమి
నవమి: తె॥ 5-03
శ్రవణం: రా॥ 10-08
వర్జ్యం: రా॥ 2-11 నుంచి 3-49 వరకు

1963 అక్టోబర్ 27 ఆదివారం
శ్రీశోభకృత్తునామ సంవత్సర
నిజ ఆశ్వయుజ శుద్ధ దశమి
దశమి: తె॥ 4-42
ధనిష్ఠ రా॥ 10-32
వర్జ్యం: తె॥ 5-41 నుంచి

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

సవాలు చేస్తే మరపురాని జవాబు

శ్రీ షంసుద్దీన్ పాకిస్తాన్‌కు నిన్న చేసిన హెచ్చరిక తన తరపునే కాదు, కాశ్మీర్ తరపునే కాదు, భారత ప్రజాకోటి తరపునే. యుద్ధ విరమణ శ్రేణిని ఉల్లంఘించి పాకిస్తాన్ దాడి జరిపితే, దాన్ని నిరోధించడానికి నలుబదిరెండు కోట్ల భారత పౌరులు ఒక్కుమ్మడిగా లేచి నిలుస్తారు, నడుం బిగిస్తారు, కదన రంగంలోకి దూకుతారు.

అమెరికా సరఫరా చేసిన ఆయుధాలు తనకున్నవని పాకిస్తాన్ విర్రవీగుతున్నట్టున్నది. అమెరికాకు తా విచ్చిన మాటకు భిన్నంగా అల్జీరియాలో ఫ్రాన్సు అమెరికన్ ఆయుధాలను విని యోగించుకొన్నట్టే, కాశ్మీర్‌పై దండయాత్రకు వాటికి తాను వినియోగించు కొనవచ్చునని భావిస్తున్నట్టున్నది. మాట తప్పిన ఫ్రాన్సును అమెరికా ఏమీ చేయలేకపోయినట్టే, తనను కూడా ఏమీ చేయలేదని తలపోస్తున్నట్టున్నది. చైనాతో సరిహద్దు వివాదం కొనసాగుతున్న ఈ తరుణమే కాశ్మీర్‌పై తిరిగి తన ముట్టడికి ఉత్తమమైనదని విశ్వసిస్తున్నట్టున్నది.

ఈ సారి కేవలం బెదిరింపులతో, బూరింపులతో అది సరిపెట్టనున్నట్టు తోచదు. ఇంతటితోనే సరిపెట్టగోరితే, ముందు అస్సాం సరిహద్దులపై, ఇప్పుడు కాశ్మీర్ యుద్ధవిరమణ శ్రేణి సమీపంలో తన సేనలను కేంద్రీకరించడం దేనికి? కాశ్మీర్‌పై తిరిగి తాను ముట్టడి ప్రారంభిస్తే, తూర్పు పాకిస్తాన్ ప్రాంతాన్ని తాను కోల్పోడానికి బహుశా ఒక వారమైనా పట్టదని ఇదివరలో పాకిస్తాన్‌కు కొంత బెదురు వుండేది. ఈ విషయంలో చైనామంచి పాక్ ప్రభుత్వానికి హామీ లభించిన దేమో తెలియదు.

ఏమైనా, ముందు ఆజాద్ కాశ్మీర్ దళాలను, కాశ్మీర్ విమోచన వాలంటీర్ దళాలను యుద్ధ విరమణ శ్రేణిని ఉల్లంఘించడానికై పాకిస్తాన్ ఉసికొల్పడానికి సన్నద్ధపడుతున్నట్టు కానవస్తున్నది. వారి చర్యలతో తనకు నిమిత్తం లేదని ఆదిలో తాను నాటకమాడవచ్చు. వారి ఊచకోత జరగ నారంభించినంతనే స్వాతంత్ర్య యుద్ధ యోధుల హత్యాకాండ జరుగుతున్నదన్న నెపంతో తానే రంగంలో నిలబడవచ్చు. విమోచనోద్యమాన్ని తిరిగి తీవ్రంగా ప్రారంభించాలని ఆజాద్ కాశ్మీర్‌కు చెందిన ముస్లిం కాన్ఫరెన్స్ ఈ మధ్యనే ఒక తీర్మానాన్ని చేయడమేమి, తాము ఆయుధాలను ఖరీదు చేసుకొనడానికి అనుమతించాలని ఆజాద్ కాశ్మీర్ ప్రెసిడెంట్ శ్రీ కె. హెచ్. ఖుర్షీద్ ఈ మధ్యనే పాక్ ప్రభుత్వాన్ని కోరడమేమి ఈ సందర్భంలో ప్రత్యేకంగా గమనించదగు విషయాలు. ఆజాద్ కాశ్మీర్ అనే తడిగడ్డి అడ్డం పెట్టుకుని ముట్టడికి దిగినా, దాన్ని పాకిస్తాన్ ముట్టడిగానే ఇండియా పరిగణిస్తుంది. కాశ్మీర్‌పై ముట్టడిని ఇండియాపై ముట్టడిగానే పరిగణిస్తామని ఇదివరలోనే భారత ప్రభుత్వం స్పష్టంచేసి వున్నది కూడా. అయినా, విస్తృత యుద్ధానికే పాకిస్తాన్ సన్నద్ధపడితే, మరపురాని తగు జవాబు చెప్పడానికి భారత ప్రజాకోటి ఆయత్తంగానే వున్నది.

కమ్యూనిస్టు పార్టీల ప్రపంచ మహాసభ

ఏర్పాటును గురించి ప్రస్తుతం తానేమీ చెప్పజాలనని కృశ్చెవ్ ప్రకటన

మాస్కో, అక్టోబర్ 25—ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల మహాసభ ఏర్పాటును గురించి తాను ఇప్పుడు ఏమీ చెప్పజాలనని సోవియెట్ ప్రధాని కృశ్చెవ్ నిన్న ఇక్కడ అన్నారు.

ప్రస్తుతం ఇక్కడ పర్యటిస్తున్న నేపాల్ ప్రధాని డాక్టర్ తులసిగిరి గౌరవార్థం నేపాల్ రాయబారి ఏర్పాటు చేసిన విందులో ఒక విదేశ రాయబారి అడిగిన ప్రశ్నకు ఆయన పై విధంగా సమాధానం చెప్పారు.

"నవంబర్‌లో మాస్కోలో ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల మహాసభను ఏర్పాటు చేసే అవకాశం కలదా" అని ఆ విలేకరి ప్రశ్నంతగా "ఈ ప్రశ్నకు సమాధానం చెప్పడానికి నేను సిద్ధంగా లేను. ఇంటికి వెళ్ళి ఆలోచించుకొన్న తర్వాత సమాధానం చెబుతాను" అని కృశ్చెవ్ సమాధానం చెప్పారు.

నేపాల్ దౌత్య కార్యాలయంలో గడిపిన ఒక గంట కాలంలో ఆయన చాలా సేపు మాస్కోలో జరుపుతున్న నేపాల్ విద్యార్థులతో ముచ్చటించారు. కొంతమంది విద్యార్థులు ఆయనతో రష్యన్ భాషలోనే మాట్లాడారు.

అంతకు ముందు కృశ్చెవ్, ఆయన సతీమణి నీనా కృశ్చెవ్‌లు నేపాల్ ప్రధానితో కలసి విందారగించారు.

ఈ సందర్భంలో ఆయన సోవియెట్ సహాయంతో నిర్మిస్తున్న అస్వాన్‌డామ్‌ను గురించి అరబ్ రిపబ్లిక్ రాయబారితో చర్చించారు.

ప్రపంచ కమ్యూనిస్టుపార్టీల మహాసభ ఏర్పాటుకు ఇటాలియన్ పార్టీ వ్యతిరేకత

రోమ్, అక్టోబర్ 25—చైనీస్ కమ్యూనిస్టు పార్టీ అభిప్రాయాలను అందిపుచ్చుకొని ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల మహాసభ ఏర్పాటుకు ఇటాలియన్ కమ్యూనిస్టు పార్టీ నిన్న తన వ్యతిరేకతను తెలియజేసింది.

బుడ్మాపెస్టు, అక్టోబర్ 25—చైనా-ఇండియా సరిహద్దు వివాదం ఐక్యరాజ్య సమితి ద్వారా పరిష్కరించాలని నేపాల్ రాజమహేంద్ర నిన్న విజ్ఞప్తి చేశారు.

సమితి దినోత్సవం సందర్భంగా శ్రీ మహేంద్ర వందేళ్ళాన్ని ఇస్తూ, ఇండియా, చైనాలమధ్య సంభవించిన వివాదాన్ని ఐక్యరాజ్య సమితిద్వారా పరిష్కరించడానికి ప్రపంచ రాజ్యాలు తగిన వాతావరణాన్ని కల్పించాలని చెప్పారు.

(1 వ పేజీ తరువాయి)

మొరాకో రాజు మొదలైనవారి అవలంబించడంవల్ల ఇథియోపియా చక్రవర్తి హెయిలీసెలాసీ, సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌లు చేసిన రాజీ ప్రయత్నాలు విఫలమైనవని ఆయన చెప్పారు.

అల్జీరియా, మొరాకో సేనలమధ్య భీషణ పోరాటం ఇంకా జరగవలసి వున్నదని, ఇప్పటివరకు ఒన్న పంచవర్షాలలో మాత్రమే జరగాయని ఆయన అన్నారు. హవన్ మొరాకో ప్రజాభిప్రాయాన్ని మన్నించుకుండా విదేశీయుల ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొని వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు.

ప్రెసిడెంట్ టిటో సందేశం

అల్జీరియా-మొరాకో సరిహద్దు వివాదం రాజీయత్నంగా పరిష్కారం కావాలని యుగోస్లావియా అభిలషిస్తున్నదని పేర్కొంటూ ప్రెసిడెంట్ బెన్‌బెల్లా, రాజు హసన్‌లకు ప్రెసిడెంట్ టిటో వ్యక్తిగత సందేశాలు పంపినట్టు ఒన్న బెల్‌గ్రేడ్‌లో ప్రకటించారు.

ఇథియోపియారాజు ప్రకటన

టు.వ, అక్టోబర్ 25—అల్జీరియా ప్రెసిడెంట్ బెన్‌బెల్లా, మొరాకో రాజు హసన్‌తో త్వరలో లిబియాలో సమావేశం కావడానికి అంగీకరించారని ఇథియోపియా చక్రవర్తి హెయిలీసెలాసీ పత్రికోద్యోగ నేతిక్కడ ప్రకటించారు.



"ఈ భూతద్దంలోనుంచి చూడండి!"

కాశ్మీర్‌లో ఉద్రిక్త పరిస్థితు లేర్పడినవని అమెరికా, బ్రిటన్‌లకు నిరూపించడానికిగాను, యుద్ధ విరమణ శ్రేణిని ఇండియా ఉల్లంఘిస్తూ జూస్తున్నదని పాకిస్తాన్ ఆరోపణ చేస్తున్నది. —["నేషనల్ హెరాల్డ్" సౌజన్యంతో.]

పెద్ద ఎత్తున బియ్యం సేకరణ కార్యక్రమం

వచ్చే పంటకాలంలో అమలుజరుపుతారట

ప్రొక్యూరుమెంటు పద్ధతిలో మార్పులు బహుశా సంభవం

న్యూఢిల్లీ, అక్టోబర్ 25—వివిధ రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా సరఫరా చేయడానికి గణనీయంగా బియ్యం నిల్వలను పుంచాలని, దీనికి వచ్చే పంట కాలంలో పెద్ద యెత్తున ప్రొక్యూర్‌మెంట్ కార్యక్రమాన్ని చేపట్టవలసివస్తుందని తెలుస్తున్నది.

ప్రణాళిక సంఘం ప్రస్తుతం యోచిస్తున్న ధోరణి ప్రకారం ఈ పై కార్యక్రమాన్ని చేపట్టవచ్చునని అంచనా వేస్తున్నారు.

దీని నిమిత్తం ప్రస్తుతం కొన్ని రాష్ట్రాలలో మిల్లర్ల నుంచి స్వచ్ఛంద ప్రాతిపదికపై బియ్యం సేకరిస్తున్న విధానాన్ని కొంత మేరకు సవరించవలసి వుంటుంది.

నవంబర్ అఖరులో కొత్త పంట వచ్చేవరకు దేశంలో బియ్యం సరఫరా పరిస్థితి గడ్డుగానే వుంటుందని తెలుస్తున్నది.

1962-63 సంవత్సరంలో కంటే 1963-64 లో బియ్యం సరఫరా పరిస్థితి మెరుగుగా వుంటుందని, అయితే వచ్చే సంవత్సరం బియ్యం సరఫరా పరిస్థితిని అప్రమత్తతతో పరిశీలించవలసి వుంటుందని అధికార వర్గాలవారు అంటున్నారు.

సంఘంలో వ్యవసాయ వర్గాలవారి అవసరాలకు తగిన తగు సత్యజీవనావసర వస్తువుల సరఫరాచేయు విషయంలో చాలా దుకాణాలు, వినియోగదారుల సహకార సంఘాలు అంతగా అభివృద్ధి సాధించ లేకపోయినవని తెలుస్తున్నది.

ప్రస్తుత స్థాయిలో బియ్యం ధరలు వున్నవత్తిడి అధికంగా చాలా దుకాణాలను తెరవవలసిన అవసరతకు పుట్టుదు. దీని దృష్ట్యా అవసరమయిన బియ్యం నిల్వలను వుంచే సమస్య మరింత కష్టసాధ్యం కాగలదని అంటున్నారు.

ఈ పరిస్థితిని ఎదుర్కొనడానికి పి. ఎల్. 480 క్రింద, ఇతరత్రా దిగుమతులు సరిపోవని కారణంగా పెద్ద యెత్తున ప్రొక్యూరుమెంట్ కార్యక్రమాన్ని చేపట్టవలసి వుంటుందని భావిస్తున్నారు.

దేశంలో బియ్యం సేకరణ ఈ సంవత్సరం లోగడ సంవత్సరాలకంటె అధికమయినా 1962-63 లో బియ్యం ఉత్పత్తి పడిపోవడం దృష్ట్యాను, ప్రొక్యూరుమెంట్ విధానం మరింత సమర్థతతో నిర్వహించడానికి తగు మార్పులు చేయలేకపోవడం దృష్ట్యాను ఆశించినంతగా ఫలితాలను సాధించలేకపోయారు.

ప్రభుత్వం ప్రకటించిన ప్రొక్యూర్‌మెంట్ ధరకు, మార్కెటు ధరకు వ్యత్యాసం వుండడం దృష్ట్యా, ముఖ్యంగా స్వచ్ఛంద ప్రాతిపదికపై బియ్యం సేకరణ పద్ధతి అమలులో వున్న ప్రాంతాలలో ఆశించినంతగా బియ్యాన్ని సేకరించ లేకపోవడానికి దోహదం చేసినది.

మార్చి నెలాఖరును, సెప్టెంబర్ మూడవ వారంలోపు బియ్యం ధరలు సుమారుగా 12.7 వంతులు పెరిగినవి. ఈ పెరుగుదల లోగడ రెండు సంవత్సరాలు ఇదే దశలో పెరుగుదలకంటె హెచ్చు. ఈ సంవత్సరంలో బియ్యం తక్కువగా లభించడం మూలంగా ఈ పెరుగుదల వున్నదని పేర్కొంటున్నారు

1962 సెప్టెంబర్ 22 వ తేదీ, 1963 సెప్టెంబర్ 21 వ తేదీలలోపు బియ్యం ధరలు, క్రితం సంవత్సరంలోని మాటికి అందు వంతులు పెరుగుదలతో పోల్చినప్పుడు మాటికి 14.4 వంతులు పెరిగినవి. ఈ విధమైన పెరుగుదల రోజు లోగడ సంవత్సరంలో ఒరిస్సా, అస్సాం పశ్చిమ బెంగాల్ మున్నగు రాష్ట్రాలలో వ్యక్తమవుతూవుండేది అయితే ఇదే ధోరణి తదుపరిమిగులు రాష్ట్రాలయిన ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్‌లాటి వాటిలో కూడా వ్యక్తమయినది.

బియ్యం విషయంలో దీర్ఘకాలిక విధానం అవలంబించడానికి దాదాపు 20 లక్షల టన్నుల బియ్యాన్ని నిల్వ వుంచాలి. ఈ నిల్వలను పాక్షికంగా దేశంలో ప్రొక్యూర్‌మెంట్ ద్వారాను, విదేశ దిగుమతుల ద్వారాను వుంచాలి.

ఈ లక్ష్యాన్ని దృష్టిలో వుంచుకొని, ఉత్పత్తిదారులకి గిట్టుబాటు ధరను చెల్లించడానికి వీలుగా, బియ్యంతో పాటు ధాన్యాన్ని, ముఖ్యంగా మారుమూల ప్రాంతాలలో విస్తృతంగా సేకరించడానికి కేంద్ర ప్రభుత్వం పథకం రూపొందించింది. ఈ పథకం ప్రకారం అనేక బోట్ల కొత్తగా కొనుగోలు కేంద్రాలను స్థాపించారు.

బియ్యం ప్రొక్యూర్‌మెంట్ ధరతో పోల్చి అనుకూలమైన ధరకు ధాన్యాన్ని సేకరిస్తారు.

నైజాం ఆస్తులపై పన్ను

కేంద్రంనుంచి రాబట్టడానికియత్నించాలని కార్పొరేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబర్ 25—

నైజాం అనుభవిస్తున్న ప్రత్యేక హక్కుల దృష్ట్యా కోల్పోయిన మొత్తాన్ని తిరిగి కేంద్ర ప్రభుత్వంనుంచి రాబట్టడానికి యత్నించవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ కార్పొరేషన్‌కు సూచించింది.

నైజాం ఆస్తులపై పాలిపా రెండు-మూడు లక్షల రూపాయల ఆదాయం లభించగలదని, అయితే భారత ప్రభుత్వం నైజాంతో చేసుకున్న ఒప్పందం దృష్ట్యా వీటిని మినహాయించారని, కార్పొరేషన్ వాడ కలుగజేస్తున్న పదుపాయాల క్రింద నైజాం పాలిపా 50 వేల రూపాయలు మాత్రం విరాళంగా ఇస్తున్నారని మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సమస్యను ప్రభుత్వం పరిశీలించి సవరణ కమిషనరుకు అభిప్రాయాలను తెలియజేస్తూ, మద్రాసులో దౌత్యోద్యోగులను మునిసిపల్ పన్నుల చెల్లింపు నుంచి మినహాయించారని, అయితే కార్పొరేషన్‌కు ఆ మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తున్నదని పేర్కొన్నారు.

నైజామ్‌కూడా కేంద్ర ప్రభుత్వం మినహాయింపుకు మంజూరు చేసినదని. కాగా, ఈ రూపంలో కోల్పోయిన మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం నుంచి హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కోరవచ్చునని రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయాన్ని వ్యక్తపరచినది.

కొన్ని సంవత్సరాలుగా కోల్పోయిన మొత్తాన్ని చెల్లించవలసినదిగా రాష్ట్రప్రభుత్వం ద్వారా, మునిసిపల్ కమిషనర్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరవచ్చునని తెలుస్తున్నది.

డ్రైనేజి పన్నుకు ఆమోదం

డ్రైనేజి పదుపాయం వున్నా లేకపోయినా, నగరంలోని అన్ని భవనాలు ఒక వంతు డ్రైనేజి పన్నును చెల్లించాలని కార్పొరేషన్ విన్న విర్ణయించినది. ఈ పన్నును ఈ సంవత్సరం ఏప్రిల్ ఒక తేదీనుంచి వసూలు చేస్తారు.

ఈ పన్నును విధించవలసినదిగా స్థాయీ సంఘం ప్రతిపాదన చర్చకు వచ్చినప్పుడు మజ్లిస్ నాయకుడు శ్రీ సలాహుద్దీన్ దీనికి అత్యంతరం తెలుపుతూ, ప్రజలపై ఇప్పటికే అధికంగా పన్నులు విధించడం జరిగిందని అన్నారు.

నగరంలో పన్నులు గరిష్ఠ పరిమితిలో వున్నవని. అత్యయిక పరిస్థితి ప్రకటించిన దినత్య జీవితావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగినవని. కొత్తగా పన్నులు విధించడం మూలంగా పేద ప్రజలు మరింతగా దెబ్బతినగలరని ఆయన అన్నారు

శ్రీ డి. సత్యనారాయణ శాస్త్రి మాట్లాడుతూ ఈ విధమైన పన్నును నిషేధించాలని మునిసిపల్ కమిషనర్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరవచ్చునని తెలుస్తున్నది.

"భారత వీర" లోని మంటలను చల్లార్చ గలిగినారట

మద్రాసు, అక్టోబర్ 25—మొన్న మంగళవారం నాడు అగ్ని ప్రమాదానికి గురి అయిన "భారత వీర" నౌకలో మంటలను నిన్న రాత్రి 12 గంటలకు ఆదుపులోకి తేగలిగారు.

మొన్న తుపానులో ఇక్కడకు అయిదు మైళ్ళ దూరంలో తీరప్రాంతానికి కొట్టుకొచ్చిన ఈ నౌకలోని మంటలను ఆర్పడానికి అగ్నిమాపకదళం పడ్డులు, బారులు నౌకలో ప్రవేశించారు. ఈ కార్యక్రమంలో రెండు వందల మంది పాల్గొన్నారు. నౌక దక్షిణ భాగంలోకి ప్రవేశించి అగ్నిమాపక చర్యలను కొనసాగించారు.

అగ్నిప్రమాదం విషయంలో నౌకా వాణిజ్యశాఖ ప్రధానాధికారి దర్యాప్తు జరుపుతారు.

హైదరాబాద్-బందరు రాత్రి బస్‌లు

రాకపోకల వేళలలో మార్పులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 25— హైదరాబాద్—బందరు రాత్రి ఎక్స్‌ప్రెస్ బస్ సర్వీస్ రాకపోకల విషయంలో నేటినుంచి ఈ క్రింది మార్పు జరుగుతుంది.

నవరించబడిన వేళల ప్రకారం హైదరాబాద్‌లో బస్ రాత్రి తొమ్మిది గంటలకు బయలుదేరి మరునాటి ఉదయం 6-30 గంటలకు బందరు చేరుతుంది. బందరులో రాత్రి ఎనిమిది గంటలకు బయలుదేరే బస్ మరునాటి ఉదయం 5-30 గంటలకు హైదరాబాద్ చేరుతుంది.

తాడేపల్లిగూడెంలో ఉప్పుడు బియ్యం నిల్వలు

పర్మిట్లు నిలిపివేసినందుకు వ్యాపారుల ఆందోళన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, అక్టోబర్ 25— అధిక ధరలకొన్న పల్లర్లు, గరిటె, ఉప్పుడు బియ్యం దాదాపు పది వేల బస్తాలు రైస్ మిల్లర్ల వద్ద లభ్యంకాగలవని పశ్చిమ గోదావరి జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు శ్రీ తన్నా రెడ్డి సత్యనారాయణరావు చెప్పారు పశ్చిమ బెంగాల్‌కు పర్మిట్లు జారీ చేయడం హఠాత్తుగా ఆపుచేయడంవల్ల, ప్రయివేట్ వ్యాపారులకు విశేషనష్టం సంభవించిందని చెప్పారు ఇప్పుడైనా, నిలిపివేయబడిన పర్మిట్లు జారీచేసినట్లయితే కొంతమంది నష్టం నుంచి బయటపడవచ్చునని పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌లో పరిస్థితి దృష్ట్యా, ధరలు పెరిగే అవకాశంలేదు

గరిటె, పల్లర్లు ఉప్పుడుబియ్యం ధరలు పెరిగే అవకాశంలేదు ఎగుమతులు లేనందున పల్లర్లు ఉప్పుడుబియ్యం స్థానిక మార్కెట్ 40 రూపాయలకు విక్రయించబడుతున్నది.

పల్లర్లు, బంగారుతీగలు, బియ్యం మందంగా వున్నవి. జిల్లాలో పదివేల బస్తాల బంగారుతీగల బియ్యం నిల్వవున్నట్టు తెలిసింది. మహారాష్ట్రానికి ఎగుమతి చేయడానికి యిచ్చిన పర్మిట్లు నిరుపయోగపరచుకోలేదు. మహారాష్ట్రలో వాటికి గిరాకీలేదు.

శిశు ప్రదర్శన

తాడేపల్లిగూడెం, అక్టోబర్ 25—జాతీయ సమైక్యత సాధించడానికి కృషి చేయవలసిందిగా డాక్టర్ టి కనకరాజు (ఎం ఎల్. సి) ఇక్కడ 20 వ తేదీన ఒక సభలో ప్రసంగిస్తూ ఉద్బోధించారు.

స్థానిక లలితకళా సమితివారు ఈ సభను ఏర్పాటు చేశారు. శ్రీ తుమ్మలపల్లి వీరభద్రరావు (ఎం ఎల్. సి) అధ్యక్షత వహించారు.

పథనాటకం తరువాత ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. అంతకు ముందు శ్రీ వి. డి. రెడ్డి జాతీయ పతాకం ఎగురవేశారు.

శ్రీ వై. ఎన్. ఎన్. మూర్తి వందన సమర్పణ చేశారు.

పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ ఎన్ ఎన్ శైలం అక్టోబరు 24 వ తేదీన మాట్లాడుతూ శాసన సభ్యులు కాగోరే యువకులు ముందుగా స్థానిక వ్యవసాయాల పంచాలలో చేరి అనుభవాన్ని పొందిన పక్షంలో ఉత్తమ సేవ చేయగలుగుతారని సలహా ఇచ్చారు.

జీవనాక్యం

ఆంధ్ర సాహిత్య అకాడమీ సభ్యత్వం

ఆంధ్ర సాహిత్య అకాడమీ పునర్రచనత్వరలో జరుపబడుతుంది. ఇందులో ప్రాతినిధ్యం ఆంధ్ర రాష్ట్రంలో తెలుగు సాహిత్య సేవ చేసిన వారికి అక్కడి కవి పండితులకు, ఆ రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాలకు మాత్రం పరిమితం చేయబడింది.

రాష్ట్రేతర ఆంధ్రులలో తెలుగు భాషా సాహిత్యాలకు సేవచేసిన వారికి ఆంధ్ర భాషా శాఖలను ఏర్పాటుచేసి పోషిస్తున్న మద్రాసు మైసూరు విశ్వవిద్యాలయాల వారికి కూడా సభ్యత్వం యివ్వడం సముచితంగా వుంటుంది. దీని అనుభవం కూడా ఆంధ్ర భాషా సాహిత్యాలకు దోహదం కాగలదని ఆశించవచ్చు

విద్వాన్ కె. సుబ్బరామప్ప,
తెలుగు భాషా శాస్త్రాచార్యుడు,
మైసూరు విశ్వవిద్యాలయం.

• • •

గ్రామోద్యోగులు: సుప్రీంకోర్టు తీర్పు

పెరవలిపాలెం కేసులో గ్రామోద్యోగుల వంశపారంపర్య హక్కులు రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది ఈ తీర్పు అమలుజరిపే మిషతో రాజ్యాంగం అమలులోకి వచ్చిన తరువాత, అనగా 1950 జనవరి 26 తర్వాత మద్రాసు గ్రామోద్యోగుల చట్టంలోని వంశపారంపర్య హక్కులను సవరించి నియమించబడిన గ్రామోద్యోగుల ఉద్యోగము లన్నీ చెల్లనేరవని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ మధ్య ఒక ప్రకటన చేసింది. ఇది నిజంగా దుర్దినము. ఇదివరకెన్నడు కనివిని విషయము.

కోర్టు తీర్పులను కోర్టుకు వెళ్ళిన వారివరకే పరిమితం చేయడం ప్రభుత్వం ఆచారం. తీర్పునకు పూర్వం జరిగిన నియామకాలకు పూర్వమెన్నడు భంగం వాటిల్లలేదు. భవిష్యత్తులో తీర్పు అంతరాయ వేయ విషయం.

కల ప్రాతిపదికపై జిల్లా ముసబులు నియామకం రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. కోర్టుతీర్పు ఇచ్చేటప్పటికే దాదాపు 85 జిల్లా ముసబులు శాశ్వత కల ప్రాతిపదికపై అభ్యర్థులను ప్రభుత్వం ఎన్నికచేసి నియమించింది. రిట్ దాఖలుచేసి విజయం పొందిన శ్రీ వెంకటరమణ దరఖాస్తు మాత్రం అర్హతమీద విచారించి, వారిని ఒక జాబితాలో చేయమంటిందని తీర్పు తదనంతరం. రాజ్యాంగ విరుద్ధమని నిర్ణయించబడిన కల ప్రాతిపదికపై ఎన్నికచేసిన 85 జిల్లా ముసబులలో ఏ ఒక్కరి ఉద్యోగములు చెల్లవని ప్రభుత్వం ప్రకటించలేదు

పైన చెప్పిన సుప్రీంకోర్టు తీర్పు తదనంతరం మరొక న్యాయవాది (శ్రీ యల్. వి. యస్. హనుమంతరావు మద్రాసు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముల) తన దరఖాస్తు కూడ తెలిసి తేలవలసిన్నట్టి నిర్ణయించ వలసిందిగా రిట్‌దాఖలు చేశారు. శ్రీ వెంకటరమణ దాఖలుచేసిన రిట్‌ను సుప్రీంకోర్టు అంగీకరిస్తే కల ప్రాతిపదికపై నియమించబడిన ఉద్యోగములన్ని ప్రభుత్వం రద్దుచేసి, తన దరఖాస్తుకూడ శ్రీ వెంకటరమణ దరఖాస్తుతోబాటు తెలిసి తేలవలసిన్నట్టి నిర్ణయిస్తారనే దృఢనమ్మకంతో తాను శ్రీ వెంకటరమణతోబాటు ప్రత్యేకంగా మరొక రిట్‌దాఖలు చేయలేదని అయనవారి చాలు. కాగా ఆంధ్ర మద్రాసు ప్రభుత్వములు, ఆయన రిట్ దరఖాస్తుకు కాలదోషం పట్టిందని వితండ వాదన మొదలెట్టినవి. భారత రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులు పదిహేను సంవత్సరాలు పట్టినదని ఎక్కడ కనుక ఆంధ్ర పదేళ్లలోని రైతాంగం, నిరక్షరాస్యులు బార్ అసోసియేషన్‌లు తమ మెమొరాండంలను సెలక్ట్ కమిటీ పేర న్యూఢిల్లీకి పంపాలని ఆంధ్రప్రదేశ్ కిసాన్ సమ్మేళనం అధ్యక్షులు శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

పట్టాదారులు తమ విరసనను పోస్టుకార్డు, టెలిగ్రాము, మహజర్లద్వారా పార్లమెంటు సెక్రెటరీ, న్యూఢిల్లీ అడ్రసుకు పంపాలనికూడా ఆయన తెలియజేస్తున్నారు.

రోటరీ క్లబ్‌ల మహత్తర సేవ

తణుకు సమావేశంలో ప్రశంస

తణుకు, అక్టోబర్ 25 — జీవిత విలువలను పెంపొందించుకొని, నాగరకత అభివృద్ధి చేయవలసిన బాధ్యత ప్రతిపౌరుడిపైన కలదని పశ్చిమ గోదావరి జిల్లా సెషన్స్‌జడ్జి శ్రీ ఎన్. వెంకట్రావు 18 వ తేదీన ఇక్కడ రోటరీక్లబ్‌లో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు రోటరీక్లబ్ ముఖ్యోద్దేశాలను అయన ప్రశంసించారు.

క్లబ్ అధ్యక్షుడు శ్రీ వి. విశ్వేశ్వరరావు ముఖ్యఅతిథి శ్రీ వెంకట్రావును పరిచయం చేశారు. శ్రీ వెంకట్రావు తమ ప్రసంగంలో రోటరీ సభ్యులు తమ ఆశయాలను అమలు పరచడంలో శ్రద్ధ వహించాలని చెప్పారు. పట్టుదలతో కృషిచేసి అభివృద్ధి సాధించాలని హితవు చెప్పారు. రోటరీ చేస్తున్న కృషిని అయన ప్రశంసించారు.

ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ ముళ్ళపూడి హనుమంతరప్రసాద్ (ఎం. ఎల్. ఎ) కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

శ్రీరామకృష్ణ రావు వందన సమర్పణ చేశారు.

కర్నూలు జిల్లాలో స్త్రీ జనాభ్యుదయ శాఖ

నిరుపయోగంగా వున్నదని శ్రీ ఎం. సుబ్బారెడ్డి విమర్శ

కర్నూలు, అక్టోబర్ 25— కర్నూలు జిల్లాలో శ్రీ జనాభ్యుదయశాఖ కర్నూలు పట్టణంలోని స్టేట్ అప్లర్ కేర్ హోమ్‌ల వల్ల అటు స్త్రీలకు మేలు జరగడంగాని, ఇటు ప్రభుత్వం ఆశయాలు అమలు జరగడంగాని లేదని; దీనివల్ల ప్రభుత్వానికి వృథాఖర్చు జరుగుతున్నదని మొన్న జిల్లా పరిషత్తు మూడవ స్థాయీ సంఘ సమావేశంలో శ్రీ వద్దూరు సుబ్బారెడ్డి నిరసించారు.

కర్నూలు జిల్లాలో శ్రీ జనాభ్యుదయం పేరుతో కొన్ని కేంద్రాలు వున్నప్పటికి సక్రమంగా పనిచేయడ లేదని; కర్నూలు పట్టణంలోని పతిత శరణాలయంలో వున్న అనాథ స్త్రీలకు జీవనభృతికి పనికివచ్చే విద్య లేదని అయన చెప్పారు.

మొదటి స్థాయీసంఘంలో శ్రీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో రోడ్డు రవాణా సంస్థవారి బస్సులు పక్రమంగా నడిచేటట్టు చూడడానికి జిల్లాస్థాయిలో ప్రత్యేక పరిశీలన సంఘాన్ని ఏర్పరచాలని, అందులో జిల్లాపరిషత్తు అధ్యక్షుడు; జిల్లాకలెక్టరు; జిల్లా పోలీసు సూపరింటెండెంట్; డివిజనల్ కంట్రోలర్; జిల్లా రవాణా శాఖాధికారులు సభ్యులుగా వుండాలని అన్నారు

రాజ్యాంగ సవరణకు నిరసన

కిసాన్ సమ్మేళనం విజ్ఞప్తి

విజయవాడ, అక్టోబర్ 25 — వివిధ ప్రజా సంస్థల కోరికమీద భారత రాజ్యాంగ చట్ట 17 వ సవరణ బిల్లు పరిశీలనకోసం ఏర్పడిన పార్లమెంట్ పరిశీలక సంఘం మెమొరాండాలు స్వీకరించడానికి వ్యవధిని పొడిగించాలని ఆంధ్రప్రదేశ్ కిసాన్ సమ్మేళనం అధ్యక్షులు శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

పట్టాదారులు తమ విరసనను పోస్టుకార్డు, టెలిగ్రాము, మహజర్లద్వారా పార్లమెంటు సెక్రెటరీ, న్యూఢిల్లీ అడ్రసుకు పంపాలనికూడా ఆయన తెలియజేస్తున్నారు.

యస్. య

నవంబర్ 9 నుంచి సంయుక్త వైమానిక విన్యాసాలు ప్రారంభం

—ఇవి రెండు దశలలో జరుగగలవట

న్యూఢిల్లీ, అక్టోబర్ 26—

సంయుక్త వైమానిక విన్యాసాలు తూర్పురంగంలో నవంబర్ 9 వ తేదీన, పశ్చిమ రంగంలో 14 వ తేదీన ప్రారంభం కాగలవని రక్షణశాఖ ప్రతినిధి నిన్న ప్రకటించారు.

ఈ వైమానిక విన్యాసాలు భారత వైమానిక దళం ఆధ్వర్యాన జరుగుతాయి ఈ విన్యాసాలలో బ్రిటన్‌కు చెందిన రాయల్ ఎయిర్ ఫోర్సు వైమానిక దళం ఒకటి, అమెరికా వైమానిక దళానికి చెందిన ఎఫ్-100 సైటర్ విమానాలు, ఆస్ట్రేలియా వైమానిక దళానికి చెందిన రెండు కాన్‌బెర్రా బాంబర్ విమానాలు పాల్గొంటాయి.

తూర్పు, పశ్చిమ రంగాలలో జరిగే ఈ విన్యాసాలు రెండు దశలలో జరుగుతాయని రక్షణ మంత్రిత్వ శాఖ ప్రతినిధి వెల్లడించారు. తూర్పు రంగంలో మొదటి దశ విన్యాసాలు నవంబర్ తొమ్మిదవ తేదీన ప్రారంభ మౌతాయని, తర్వాత నాలుగు రోజులు గడచిన తర్వాత రెండవ దశలో రెండు రోజులు ఈ విన్యాసాలు జరుగుతాయని ఆ ప్రతినిధి వివరించారు.

పశ్చిమ రంగంలో విన్యాసాలు మొదటి దశ 14 వ తేదీన ప్రారంభమై రెండు రోజుల పాటు జరుగుతాయి. తర్వాత ఒక రోజు ఆగి ఇస్తారు. ఆ తర్వాత రెండవ దశ ప్రారంభమై ఈ విన్యాసాలు నాలుగు రోజుల పాటు జరుగుతాయి.

బ్రిటన్ నుంచి రాగల కాన్‌బెరిన్ దళంలో 12 సైటర్ విమానాలు ఈ నెలాఖరుకు కలకత్తాకు చేరగలవని, ఈ విమానాలు తూర్పు రంగంలో జరిగే విన్యాసాలలో పాల్గొంటాయని రక్షణశాఖ ప్రతినిధి తెలియజేశారు.

18 సైటర్ విమానాలుకల అమెరికన్ వైమానికదళం నవంబర్ మొదటివారంలో ఇండియా చేరుకుంటుంది. ఈ విమానాలు ఆస్ట్రేలియా వైమానిక దళానికి చెందిన రెండుకాన్‌బెర్రావిమానాలు పశ్చిమరంగంలో జరిగే విన్యాసాలలో పాల్గొంటాయి.

రాడార్ యంత్రాల పద్ధతిని, అమెరికా, బ్రిటన్‌లు పరస్పరం చేసిన వార్తా పరికరాల విస్తృతాన్ని పరీక్షించడంలో తోడ్పడడానికి ఈ విన్యాసాలు ఉద్దేశించబడినవని ఆ ప్రతినిధి వివరించారు.

ఈ విన్యాసాలలో భారత వైమానిక దళానికి చెందిన వంద సైటర్, బాంబర్ జెట్ విమానాలు పాల్గొంటాయి. వీటితోపాటు సహాయ దళాలుకూడా వుంటాయి. ఇంతే గాకుండా అవసరమైనప్పుడు సహాయ కార్యక్రమాలు నిర్వహించడానికి అవసరమైన రవాణా విమానాలు, హెలికాప్టర్స్ కూడా ఈ విన్యాసాలలో పాల్గొంటాయని ఆ ప్రతినిధి తెలియజేశారు.

భారత వైమానిక దళంలో ఆధునిక ట్రాన్స్‌సోనిక్ జెట్ విమానాలు, ధ్వని వేగం కంటె ఎక్కువ వేగంతో పయనించగల విమానాలుకూడా ఈ విన్యాసాలలో పాల్గొంటాయి.

ఈ విన్యాసాలలో నాలుగు వేల మంది భారత వైమానిక దళ సిబ్బంది పాల్గొంటారు. అమెరికా వైమానిక దళానికి చెందిన సిబ్బంది 450, బ్రిటిష్ వైమానిక దళానికి చెందిన 288 మంది పాల్గొంటారు. ఆస్ట్రేలియాకు చెందినవారు 13 మంది మాత్రమే వుంటారు. అయితే ఇండియాకు కాన్‌బెర్రా విమానాలు వున్నందువల్ల ఆస్ట్రేలియాకు భారత వైమానిక సిబ్బంది తోడ్పడతారు.

సైటర్ విమానాలు విన్యాసాలు జరుపుకుండగా వాటికి తగిన పెట్రోల్ సరఫరా చేసే నిమిత్తం బ్రిటిష్ వైమానిక దళంవారు కొన్ని ట్యాంకర్ విమానాలనుకూడా వినియోగిస్తారు.

ఈ విమానాలు కొద్ది కాలం పాటు బాగాయి, కలకత్తాలలో వుంటాయి. సైటర్ విమానాలు తమ విన్యాసాలు పూర్తిచేసిన తర్వాత ఈ ట్యాంకర్ విమానాలు స్వదేశం వెడతాయి. ఈ ట్యాంకర్ విమానాల సిబ్బందిని ఏలెక్కలోకి తీసుకొనని పక్షంలో ఈ విన్యాసాల సందర్భంలో అమెరికా, కామన్వెల్త్ దేశాలకు చెందిన 750 మంది ఇండియాలో వుంటారు.

అమెరికా వైమానిక దళం రెండు రాడార్ నెట్లను పరస్పరం చేసినవని, వీటి విషయంలో గత ఎనిమిది వారాల నుంచి సిబ్బంది శిక్షణ పొందుతున్నారని రక్షణ శాఖ ప్రతినిధి వివరించారు.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ విషయంలో శిక్షణ ఆదిలో ఆశించిన దాని కంటె మెరుగుగా కొనసాగుతున్నదని ఆయన తెలియజేశారు.

రాడార్ పద్ధతిని నిర్వహించడం భారత వైమానిక దళానికి ఇదే మొదటిసారి అని అభిప్రాయపడవచ్చునని, వాస్తవానికి భారత వైమానిక దళానికి పదహారు వంతత్సరాల నుంచి రాడార్ నెట్లు కలవని, అయితే ప్రతిసారి ఆధునిక పరికరాల వినియోగంలో వారు శిక్షణ పొందుతున్నారని ఆయన అన్నారు.

భారత వైమానిక దళానికి అమితవేగంతో పయనించగల విమానాల అవసరం కలదని, సముద్ర మట్టం నుంచి 30 వేల అడుగుల ఎత్తువరకు వున్న పరిస్థితులను భారత వైమానిక దళం ఎదుర్కొనవలసి వుంటుందని ఆయన అన్నారు.

లోతైన లోయలు, ఎత్తైనా సర్వతాలు వల్ల రాడార్‌ను ఉపయోగించడంలో పెక్కు సమస్యలను ఎదుర్కొనవలసి వుంటుందని ఆయన అన్నారు. అందువల్ల భారతీయ వైమానిక దళానికి అమిత వేగంతో పయనించగల విమానాలు అవసరమని ఆయన చెప్పారు.

వైమానిక విన్యాసాలకు సంబంధించిన సాంకేతిక సమస్యలను గురించి ప్రస్తావిస్తూ, శత్రువుల బాంబర్ విమానం వచ్చిందని కనుగొన్నప్పుడు దాన్ని ఎదుర్కొనగల విమానాలు మనకు లేకపోయిన పక్షంలో మొత్తం వ్యవస్థదెబ్బతినగలదని ఆ ప్రతినిధిచెప్పారు. యుద్ధ విమానాలు 45 వేల నుంచి 50 వేల అడుగుల ఎత్తున పయనిస్తున్నప్పటికీ, అది మనకు నష్టం కలిగించడానికి ముందుగానే సకాలంలో దాన్ని కూల్చివేయాలని ఆయన అన్నారు శత్రు విమానం మనకు నష్టం కలిగించడానికి ముందుగా దాన్ని కూల్చివేయడమే మన లక్ష్యమని ఆయన అన్నారు.

ఈ విన్యాసాలకాలంలో అంతర్జాతీయ సరిహద్దులను ఉల్లంఘించే సమస్య వుండబోదని ఆయన చెప్పారు. ఈ విన్యాసాలు రేయింబవళ్ళు జరుగుతాయని ఆయన వివరించారు.

రాడార్‌ను వినియోగించడంలో శిక్షణకే ఈ విన్యాసాలలో ప్రాముఖ్య మివ్వబడుతుందని ఆయన అన్నారు.

అమెరికా వైమానిక దళాన్ని నిర్వహించే అధికారికి బ్రిగేడియర్ జనరల్ హోదా వుంటుంది. ఇది ఎయిర్ కమెడోర్ హోదాకు సమానమైనది.

బ్రిటిష్ వైమానిక దళం విమానాలను గ్రూప్ కెప్టెన్ నిర్వహిస్తారు.

ఢాకా, రాజషాహీలలో ఇండియా లైబ్రరీలు

మూసివేయవలసిందిగా పాకిస్తాన్ ఉత్తరువు

కరాచీ అక్టోబర్ 25—తూర్పు పాకిస్తాన్‌లోని ఢాకా, రాజషాహీ పట్టణాలలో భారత హైకమిషన్ నిర్వహిస్తున్న గ్రంథాలయాలను వెంటనే మూసివేయ వలసిందిగా పాకిస్తాన్ ప్రభుత్వం నిన్న ఉత్తరువు చేసింది.

పాకిస్తాన్ వ్యతిరేక కార్యకలాపాలకు ఈ గ్రంథాలయాలు కేంద్రాలు అయినవనడానికి నిదర్శనాలు కనిపిస్తున్నవని ఇక్కడ విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆరోపించారు.

ఈ గ్రంథాలయాలు అనుమతి పొందకుండా ఏర్పాటయినవని ప్రకటనలో పేర్కొన్నారు.

ఇండియన్ హైకమిషన్‌వారుకరపత్రాలు మొదలైన వాటిని ప్రచురించడం ద్వారా పాకిస్తాన్ వ్యతిరేక ప్రచారాన్ని చేస్తున్నారన్న విషయాన్ని కమిషన్ దృష్టికి తీసుకొనవచ్చామని, ఇటువంటి దుష్ప్రచారాన్ని నిలిపివేయవలసిందిగా కోరామని ప్రకటనలో తెలియజేశారు.

నేపాల్, పాకిస్తాన్ దేశాల వాణిజ్యం

భారత భూభాగం గుండా జరగడానికి అనుమతి

ఖట్మాండూ, అక్టోబర్ 25— మొన్న ఇక్కడ ఇండియా, నేపాల్‌లమధ్య వంతకాలు జరిగిన ఒప్పందాన్ని అనుసరించి, భారత భూభాగం మీదుగా నేపాల్, పాకిస్తాన్ దేశాల మధ్య వాణిజ్యం కొనసాగడానికి విషేధాలు తొలగించబడినవి.

నేపాల్-పాకిస్తాన్ దేశాలమధ్య వాణిజ్యం ఎప్పటి నుంచి ప్రారంభించబడ వచ్చునో ఈ ఏడాది డిసెంబర్ ఒకటవ తేదీ నాటికి నేపాల్ ప్రభుత్వానికి భారత ప్రభుత్వం తెలియజేస్తుంది.

భారత భూభాగం గుండా నేపాల్ వాణిజ్యాన్ని క్రమబద్ధం చేసే ప్రస్తుత విధానం కూడా డిసెంబర్ ఒకటవ తేదీమంచి రద్దు అవుతుంది.

ప్రజా సేవకై కాంగ్రెసు వాదుల పదవీత్యాగం

"వానప్రస్థాశ్రమంలో ప్రవేశించడమే" అని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి అభివర్ణన

మద్రాసు, అక్టోబర్ 25—

ప్రముఖ కాంగ్రెసువాదులు కామరాజ్ పథకం ప్రకారం పదవులను త్యజించడాన్ని వానప్రస్థాశ్రమంలో ప్రవేశించడంతో శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి పోల్చారు.

హిందూమత ధర్మం ప్రకారం జీవితంలో వానప్రస్థం మూడవ దశగా పేర్కొనబడింది.

శ్రీ శాస్త్రి నిన్న ఇక్కడ జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ పై విధంగా చెప్పారు. ఆయన ఈ సందర్భంలో ఇంకా ఇలా వివరించారు.

"వానప్రస్థ మంటే సన్యాసాశ్రమాన్ని స్వీకరించడమని భావించరాదు. వానప్రస్థమంటేగృహస్థాశ్రమాన్ని విడనాడి, సాంఘిక సేవా కార్యక్రమాలలో పాల్గొనడమని గుర్తించాలి. ఆధునికనాయకులు కాంగ్రెసు వాదులు మంత్రి పదవులను విడనాడడం ప్రజా జీవితం నుంచి విరమించుకోవడానికి కాదు.

"కామరాజ్ పథకం ద్వారా వానప్రస్థ

విజయవాడ-వాల్తేరు రైలుమార్గంపై పెక్కుచోట్ల వరదనీరు

ఎక్స్‌ప్రెస్, ప్యాసింజర్ బండ్లు గుడివాడ, భీమవరం మీదుగా మళ్లింపు

గుంటూరు - దొనకొండ మధ్య రైళ్ళ రాకపోకలకు అంతరాయ మేర్పడినట్టు వార్త

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, అక్టోబర్ 24—

కడచిన 48 గంటలుగా ఆంధ్ర తీరప్రాంతం జిల్లాలలో భారీవర్షాలు కురవడం మూలంగా పెక్కుచోట్ల రైళ్ళ రాకపోకలకు అంతరాయం కలిగింది.

విజయవాడ-ఏలూరు మధ్య రైలుకట్టపై నీరు ప్రవహిస్తుండడం మూలంగా విజయవాడ-వాల్తేరు సెక్షన్‌లో ముఖ్యమైన ప్యాసింజరు, ఎక్స్‌ప్రెస్ రైళ్ళను, గుడివాడ, భీమవరం, నిడదవోలు మీదుగా మళ్ళించారు. మీటర్‌గేజ్ సెక్షన్‌లో గుంటూరు, దొనకొండ మధ్యకూడా రైళ్ళ రాకపోకలకు అవరోధం ఏర్పడింది.

ఏలూరు - విజయవాడ మధ్య రైలు మార్గంపై కొన్నిచోట్ల దాదాపు అడుగు నీరు ప్రవహిస్తున్నట్టు ఇక్కడ తెలియవచ్చింది. కాగా రైల్వే అధికారులు షటిల్ రైళ్ళను రద్దుచేసి, దూప్లికేట్ రైళ్ళను నడుపుతున్నారు.

హైదరాబాద్-పూరీ ఫ్యాసింజరు నేటి ఉదయం ఇక్కడనుంచి బయలుదేరి తేలప్రోలు వరకు వెళ్ళింది. అయితే తేలప్రోలు కావల రైలు మార్గంపై వరద నీరు ప్రవహిస్తుండడవ ఆ రైలును తిరిగి విజయవాడకు రప్పించారు. దానిని గుడివాడ-భీమవరం-నిడదవోలు మార్గంపై మళ్ళించారు.

మళ్ళింపు మార్గంలో రైళ్ళను అతి జాగ్రత్తగా నడపవలసినదిగా ఆదేశించారు.

విజయవాడ-వాల్తేరు సెక్షన్‌లో ఏలూరు-పవర్‌పేట, వట్లూరు-ఏలూరు, తేలప్రోలు-వట్లూరు స్టేషన్‌లమధ్య రైలుమార్గంపై వరదనీరు ప్రవహిస్తున్నందున, రైళ్ళ రాకపోకలకు ప్రమాదకరమని ఇక్కడ తెలియవచ్చింది.

మీటర్‌గేజ్ సెక్షన్‌పై గుంటూరు-దొనకొండ మధ్య పేరిచెర్లవద్ద రైల్వేమార్గంపై వరదనీరు ప్రవహిస్తున్నందువల్ల రైళ్ళ రాకపోకలను నిలిపివేశారని ఇక్కడకు తెలియవచ్చింది.

నేటిరాత్రికి ఇక్కడకు రావలసిన హౌరా-మద్రాసు మెయిల్ రాత్రి రెండు మూడు గంటలకు రావచ్చునని అంటున్నారు. హౌరా-మద్రాసు ఎక్స్‌ప్రెస్ రాత్రి ఒంటిగంటకు రావచ్చునని తెలుస్తున్నది.

రోడ్డు రవాణా సంస్థవారు విజయవాడ-ఏలూరు, విజయవాడ, మాచిపీడు, విజయవాడ - తిరుపతి బస్సు సర్వీసులను రద్దుచేశారు. విజయవాడ తిరువతి రోడ్డుపై గూడూరు సమీపంలో గండ్లుపడినవని ఇక్కడకు అందిన సమాచారం ద్వారా తెలియవచ్చింది.

విజయవాడ-హైదరాబాద్ బస్సు సర్వీసుకు అంతరాయం మేర్పడలేదు.

కలకత్తా-మద్రాసు గ్రాండ్ ట్రంకు రోడ్డుకు అనేకచోట్ల గండ్లు పడినవని, తెలుస్తున్నది. విజయవాడ, మద్రాసు, విజయవాడ, రాజమండ్రి మధ్య లారీల రాకపోకలు నిలిచిపోయినవి.

బుడమేరు వరద: అజిత్‌నగర్ కాలనీ పౌరుల దుస్థితి

నేటి ఉదయం బుడమేరుకు ఉధృతంగా వరద వచ్చింది. వరద స్థాయి తీవ్రగతిని హెచ్చడం మూలంగా అజిత్‌నగర్ కాలనీలో వున్న 1200 కుటుంబాలవారు, తమ తమ సామానులతో సురక్షిత స్థావరాలకు రావడానికి అనేక అగచాట్లకు లోనయ్యారు.

విజయవాడ-అగిరిపల్లి, నూజివీడు రోడ్డుపై ముత్యాలంపాడు మంచి పాయికాపురం వరకు బుడమేటి వరద నీరు దాదాపు నాలుగు అడుగుల లోతున ప్రవహిస్తున్నది. ఆ ప్రాంతమంతా ఒక పరన్నులాగా కన్పిస్తున్నది. కుట్టూ నీటిలో అజిత్‌నగర్ కాలనీ తెలియాడుతున్నది. పంద ఇళ్ళకు పైగా వరద నీటిలో మునిగిపోయినవి. వరద ప్రవాహం ఉధృతంగా వుండడం మూలంగా కొన్ని ఇళ్ళు కూలిపోయే ప్రమాదం వున్నదని ఆందోళనపడుతున్నారు. అజిత్‌నగర్ కాలనీ పౌరుల దుస్థితి హృదయ విదారకంగా వున్నది. కొంపాగోడు ఒడిచి కొందరు కట్టుబట్టలతో సురక్షిత స్థానానికి తరలివచ్చారు.

బుడమేరు వరద నీరు ముత్యాలంపాడులోను- నిమెంటు ఫ్యాక్టరీ కాలనీలోను కూడ ప్రవేశించాయి. ఆ ప్రాంత మంతా జలమయమయినది.

మునిసిపల్ చైర్మన్ శ్రీ ఎస్. ఎం, ఎ. బుద్దున్ నేటిరాత్రి "ఆంధ్రజ్యోతి" ప్రతినిధితో మాట్లాడుతూ, అజిత్‌నగర్ కాలనీ పౌరుల దుస్థితి అత్యంత శోచనీయమని, హృదయ విదారకమని అన్నారు.

అజిత్‌నగర్ కాలనీ పౌరులను అక్కడ మంచి తరలించి పూర్ణానందంపేట ప్రాథమిక పాఠశాలలోను, గాంధీజీ మునిసిపల్ హైస్కూలులోను, గవర్నర్‌పేట ప్రాంతంలోని పాఠశాలలోను తాత్కాలిక వసతి కల్పించడం జరిగిందని ఆయన అన్నారు.

మునిసిపల్ లారీలు, స్ట్రాక్టర్లు, ఇంజనీరింగ్, వైద్యారోగ్యశాఖ సిబ్బంది ఈ తరలింపు కార్యక్రమాలలో పాల్గొన్నారని, నేటి మధ్యాహ్నం మూడు గంటలనుంచి తాను స్వయంగా ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించానని ఆయన తెలిపారు.

సబ్ కలెక్టర్ శ్రీ గిరి కూడా అక్కడ వుండి స్వయంగా తరలింపు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఆయన పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, స్థానిక పురపాలక సంఘంవారి సహకారంతో సహాయ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నట్టు తెలిపారు.

నగరంలో పలు ప్రాంతాలు జలమయమయిన కారణంగా కలరా మున్నగు అంటువ్యాధులు ప్రబలకుండా మునిసిపల్ ఆరోగ్యశాఖ అధికారులు తగుచర్యలు గైకొనగలరని ఆయన తెలిపారు.

విజయవాడ-నున్న నీటి బస్సు సర్వీసును రద్దుచేశారు విజయవాడ-కొత్తూరు- కాదేవల్లి రోడ్డుపై రాకపోకలు స్తంభించినవి. గొల్లపూడి సమితి ప్రాంతంలో, జక్కంపూడి, నైనవరం, షహబాద్, ముస్తాబాద, నున్న, గుణదల మున్నగు గ్రామాలకు చెందిన వందలాది ఎకరాలు బుడమేటివరదనీట మునిగినవి.

సహాయ సంఘం ఏర్పాటు

విజయవాడ అజిత్‌నగర్‌కాలనీ, ముత్యాలంపాడులో బుడమేరు వరదకు గురియైన బాధితులకు తగు సహాయం అందజేయడానికి ఈ దిగువ సభ్యులతో ఒక సంఘం ఏర్పడినది.

శ్రీ ఎస్. వి. గిరి (విజయనాడ సబ్ కలెక్టరు) మునిసిపల్ చైర్మన్ శ్రీ ఎస్. ఎం. ఎ. బుద్దున్, కార్పొరేషనుమందలి ఉపాధ్యక్షులు శ్రీ జి. ఎస్. రాజు, కార్పొరేటర్ టి. వి ఎస్. తలపతిరావు, కృష్ణా జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మరపళ్ళచిట్టి, పోలీసు అసిస్టెంట్ కమిషనర్ టి. వర్తక ప్రముఖులు శ్రీ వచ్చిపులుసు వెంకటసుబ్బారావు, శ్రీ కుందేటి సత్యనారాయణ సభ్యులు

పురాతన రాగి నాణెములు

నైవేలీలో బయల్పడిన నైనం

మద్రాసు, అక్టోబర్ 25—నైవేలీ వద్ద లిగ్నైట్‌గని విస్తరణ కార్యక్రమం సందర్భంలో త్రవ్వకం పనిని నిర్వహిస్తుండగా, అయిదు అడుగుల లోతున అనేక పురాతన రాగినాణాలు లభించాయని నైవేలీలిగ్నైట్ కార్పొరేషన్‌వారు నేడు ప్రకటించారు.

ఈ నాణాలు ఒక మట్టిపాత్రలో లభించినవి. వీటిని జిల్లా అధికారులకు అప్పగించారు.

కేరళ అసెంబ్లీలో రవాణా మంత్రి శ్రీ కె. టి. అచ్చుతన్ అక్టోబర్ 24 న శేడీన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ రాష్ట్రానికి ప్రత్యేకంగా రవాణా సంస్థను నెలకొల్పే విషయమై ప్రభుత్వం యింకా యెట్టి నిర్ణయాన్ని తీసికొనలేదని చెప్పినట్టు తిరువేంద్రం వార్త.

పంజాబ్ కాంగ్రెస్ ఎం. ఎల్. ఎ లకు నోటీసులు

చండీగఢ్ అక్టోబర్ 24—పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినందుకు ఎందుకు తర్యను తీసికొనకూడదో అడుగుతూ కాంగ్రెస్ శాసన సభ్యులు శ్రీ హరిద్వార్ లాల్, శ్రీ కన్వార్‌లాల్ శర్మకు పంజాబ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నేడు నోటీసులను ఇచ్చింది వీరిరువురూ ప్రతిపక్ష వర్గానికి చెందినవారు.

నోటీసు అందిన 15 రోజులలోగా తమ సంజాయిషీని తెలియ జేయాలని లెజిస్లేచర్ పార్టీ కోరింది.

శ్రీయుతులు హరిద్వార్ లాల్, కన్వార్ లాల్ శర్మగార్లు ముఖ్యమంత్రిని, పదవీచ్యుతునిచేసే ప్రయత్నంలో శాసన సభ్యులు వెలువల ప్రతిపక్షంతో చేతులు కలుపుతున్నారని ఆరోపించారు.

శాసనసభలో ముఖ్యమంత్రి కైరాన్‌కు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రవర్తించారు అన్నారని ఆరోపించడం జరిగింది.

మరొక కాంగ్రెసు శాసనసభ్యుడు గురుదయాళ్‌సింగ్ ధిలాన్ చేసిన ప్రసంగాలు పరిశీలనలోవున్నట్టు పార్టీ ప్రతినిధి తెలియజేశారు.

రాజమండ్రి పేపరుమిల్లు

ప్రయివేటు కంపెనీకి అప్పగింతకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు వార్త

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబర్ 24—

రాజమండ్రిలోని ఆంధ్రపేపరు మిల్లును ప్రయివేటు కంపెనీకి అప్పగించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం నేటి సాయంత్రం జరిగింది.

రాష్ట్రంలో ప్రణాళికా వ్యయకాలమునమలు జరపడానికి విశేషంగా డబ్బుకావలసి వున్నందున ఆ ధన సేకరణ నిమిత్తం ఈ మిల్లును విక్రయించడాన్ని గురించి ఈ సమావేశంలో మంత్రివర్గం చర్చించినట్టు తెలియవచ్చింది.

ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు పత్రికా విలేకరులతో ఈ విషయాన్ని గురించి మాట్లాడుతూ ఇంతవరకు ఈ మిల్లును స్వీకరణ పథకం కింద ప్రభుత్వం ఒక కోటి 34 లక్షల రూపాయలు వ్యయపరచినదని, ఇంకా రెండు కోట్ల 20 లక్షల రూపాయల వరకు ఈ ప్రణాళికాంతంలోగా అర్థుచేయడానికి డబ్బు కేటాయింపు జరిగినదని. ఈ రెండు మొత్తాలు కాక మిల్లు విస్తరణకు అదనంగా 4 లేక 5 కోట్లు కావలసి వుంటుందని వివరించారు.

అయితే రాష్ట్రంలో ప్రణాళికా పథకాల కింద పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి, తుంగభద్ర ఎగువకాల్వ నిర్మాణం, విద్య, వైద్య వసతి సౌకర్యాలవంటి వాటికోసంకూడా డబ్బు కావలసివుందని ఆయన తెలిపారు.

ఇంతేకాక రాష్ట్రంలో ఎనిమిది సహకార శక్కెర ఫ్యాక్టరీలు. అవు సహకార మూలధనాలు స్థాపించవున్నందున వీటికి కూడా ప్రభుత్వం మూడు, నాలుగు కోట్ల రూపాయలు వ్యయపరచవలసి వుంటుందన్నారు

కాగా ప్రభుత్వ రంగంలో వున్న ఈ పేపర్ మిల్లును విక్రయిస్తే దాదాపు మూడు కోట్ల రూపాయలు రాగలవని, ఇందులో ఇంతవరకు పెట్టుబడిపెట్టిన డబ్బు కూడా రాబడితే సుమారు అరు కోట్ల రూపాయల వరకు కాగలదని. ఈ సొమ్ము చేతిలో వుంటే ప్రణాళికా పథకాలను సత్వరంగా అమలు జరుపవచ్చునని ఆ ప్రతినిధి తెలిపారు.

ప్రయివేటు రంగానికి ఈ మిల్లును విక్రయించడంవల్ల ప్రభుత్వానికేమీ నష్టం వుండబోదని ఆయన స్పష్టం చేశారు. ఉద్యోగావకాశాలు విషయంలో కూడా మార్పు వుండబోదన్నారు.

ఈ ఆంధ్ర పేపరు మిల్లును 1948 వ సంవత్సరంలో ఉమ్మడి మద్రాసు ప్రభుత్వం 25 లక్షల రూపాయలకు కొన్నది.

ఈ మధ్య రెండు సంవత్సరాలు తప్ప మిగతా సమయంలో ప్రతి ఏటా నగటున దీనివల్ల రెండు లక్షల రూపాయలు లాభం వస్తున్నది.

దీనిని ప్రభుత్వ రంగం నుంచి ప్రయివేటు రంగానికి మార్చడం ప్రభుత్వ విధానానికి విరుద్ధం కాదని ఆయన తెలిపారు.

అసలు పేపరు మిల్లు ప్రభుత్వ రంగం కిందికి రాదని, కనక ప్రభుత్వం చేతులలో వుంటే కావలసిన ఆర్థిక సహాయం లభించబోదని. ప్రయివేటు వ్యాపారస్తులైతే బ్యాంకు నుంచి గాని, ఇతర త్రాగాని సహాయం పొందే అవకాశం వుంటుందని ఆయన అన్నారు.

హైదరాబాద్‌లో ఒకవ్యక్తి అరెస్టు

లైసెన్సులేని మారణాయుధాలు కలిగివున్నందుకు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 25—ప్రత్యేక పోలీసు సిబ్బంది పోలీసు డిప్యూటి కమిషనర్ శ్రీ టి. పొన్నయ్య నాయకత్వాన చార్‌మినార్ సమీపంలోని గుల్బాన్‌సింగ్ బస్తీలో మహమ్మద్ యూనస్ అనే అతని ఇంటిపై దాడిచేసి లైసెన్సు లేకుండా స్వాధీనంలో వుంచుకొన్న మారణాయుధాలను వశపరచుకొన్నారు.

చాక్‌నాట్ విషయంలో పాకిస్తాన్ ఆరోపణలు

పూర్తిగా నిరాధారమని ఇండియా ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబర్ 25—

కాశ్మీర్‌నుంచి పెద్ద ఎత్తున ముస్లిం ప్రజలను గెంటివేస్తున్నారని పాకిస్తాన్ చేస్తున్న ఆరోపణను భారత ప్రభుత్వం నేడు ఖండించింది యుద్ధవిరమణ రేఖకి ఈవల భారత భూభాగంలో వున్న చాక్‌నాట్ గ్రామం విషయంలో కూడా పాకిస్తాన్ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని ప్రకటించింది.

అక్టోబర్ 16 వ తేదీన కరాచీ వ్రాసిన లేఖకు సమాధానమిస్తూ ఇండియా పాకిస్తాన్ ఆరోపణలను ఖండించింది.

ఇండియా లేఖను నేడు ఢిల్లీలోని పాక్ హైకమిషనర్‌కు అందజేశారు.

కాశ్మీర్‌నుంచి ముస్లిం ప్రజలను గెంటివేస్తున్నారని చాక్‌నాట్ గ్రామాన్ని ఆక్రమించుకొనడానికి ప్రయత్నిస్తున్నారని పాకిస్తాన్ ఆరోపించింది.

అయితే "ఆజాద్ కాశ్మీర్" దళాలు అత్మరక్షణకు సరిహద్దులలో యథాస్థితిని కాపాడడానికి అవసరమైన కర్యలను తీసికొనవలసి వుంటుందని పాకిస్తాన్ తన లేఖలో బెదరించడం శోచనీయమని భారత ప్రభుత్వం పేర్కొన్నది.

ఐక్యరాజ్యసమితి పర్యవేక్షక సంఘం ముందు పాకిస్తాన్ ఒప్పుకొన్నట్టుగా ఆజాద్ కాశ్మీర్ దళాలు పాక్ సైన్యం ఆధీనంలోనే వున్నవని భారత ప్రభుత్వం తన లేఖలో తెలియజేసింది.

పాక్ ప్రభుత్వం బాధ్యతారహితమైన, ప్రమాదకరమైన ధోరణిని అవలంబించినట్టయితే ఇండియా తన హక్కులను వినియోగించగలదని లేఖలో పేర్కొన్నది.

తమ్మిలేరు వరద బీభత్సం

ఏలూరు, అక్టోబర్ 24—

మాదేపల్లి, శ్రీపర్రు, చాటపర్రు ప్రాంతాలలో తూర్పు తమ్మిలేరు వరదలవల్ల సుమారు 15 వేల ఎకరాలు, నూరవగూడెం, కొత్తగూడెం, దెందులూరు, సత్యనారాయణపురం, సోమవరప్పాడు ప్రాంతాలలో 10 వేల ఎకరాలు, పోణంగి, కొత్తూరు, ముప్పర్రు, బూరగుగూడెం ప్రాంతాలలో పశ్చిమ తమ్మిలేరు వరదలవల్ల 15 వేల ఎకరాలు నీట మునిగి పోయినవని అంచనా వేస్తున్నారు.

కొవ్వలి వంతెనకు దిగువ భాగంలో మొండికోడు కాల్వకు కూడ ప్రక్కన దాదాపు 100 అడుగుల పొడవు గండి పడింది. ఈ గండివల్ల సుమారు వెయ్యి ఎకరాల పైరు నష్టమై వుంటుందని చెప్పబడుతున్నది.

మొత్తం తమ్మిలేరు వరదలవల్ల సుమారు లక్ష ఎకరాలు జలమయమయినట్లు భావించబడుతున్నది.

ఏలూరు పి. డబ్ల్యు. డి. అధికారులు, ఏలూరు సెక్షన్ ఆఫీసర్ శ్రీ ఎ. వి. సుబ్బారావు తమ సిబ్బందితో తమ్మిలేరు, గట్లు భద్రతమ గురించి జాగ్రత్తలు తీసుకొంటున్నారు.

కలెక్టర్ శ్రీ నాయర్, తదితర రెవిన్యూ అధికారులు, నిరంతరం వరద ప్రమాదాన్ని జాగ్రత్తగా గమనించి, ఎప్పటికప్పుడు తగు కర్యలు తీసుకొంటున్నారు.

నేటి సాయంత్రం కూడా పడమర లాకుల వద్ద తమ్మిలేరు వరద పరవళ్ళు త్రొక్కుతున్నది

గాంధీనగర్ ప్రాంతంలో వరద నీటికి కొన్ని పూరిళ్ళు నాని పడిపోతున్నట్టు తెలుస్తున్నది. జి.ఎస్. టి. రోడ్‌పై వరద నీరు ప్రవహిస్తోంది. టెలిఫోన్ లైన్స్ కొంత దెబ్బతిన్నాయి వరద ముంపువల్ల అంటువ్యాధులు ప్రబలకుండేమేనని ప్రజలు అందోళన చెందుతున్నారు. పోలీసు శాఖ, మునిసిపల్ సిబ్బంది తగు కర్యలు తీసుకొంటున్నారు.

అధికారులు నేడు ఏలూరులో రెండు బోట్ల 2500 మందికి భోజన వసతిని కల్పించారు. రాత్రి మూడువేలమందికి ఆ వసతుపాయాన్ని కలుగజేశారు.

పెదపాడు సమితి అధ్యక్షుని ప్రకటన

రామిలేరుకు, తమ్మిలేరుకు ఉధృతంగా వరదలు రావడంవల్ల పెదపాడు పంచాయతీ సమితిలోని 60 వేల ఎకరాలలో వంట నీట మునిగిపోయినదని సమితి అధ్యక్షుడు శ్రీ వి. దశరథరామయ్య నేడు ప్రకటించారు.

దీనివల్ల ఆహారధాన్యం జరిగినదని, అప్పన పీడు రోడ్డుపై నాలుగు అడుగులనీరు ప్రవహిస్తున్నదని కూడా ఆయన తెలియజేశారు

కొడుగోడనుకు వరదదెబ్బ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హనుమాన్‌జంక్షన్ అక్టోబర్ 24—ఇక్కడకు నాలుగుమైళ్ళ దూరంలోవున్న అడగొలను హరిజన వాడలోను, కొత్త పూరిలోను వరద నీరు ప్రవేశించింది.

హరిజనవాడలో కొన్ని పూరిండ్లకూలిపోయినవని తెలియ వచ్చింది.

అడగొలను పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ఎం. రామయ్య వరద బాధితులకు పాఠశాల భవనంలో తాత్కాలిక నివాసాన్ని ఏర్పాటు చేశారు.

బందరు - తిరువూరు రోడ్డుపై మూడు అడుగుల నీరు ప్రవహిస్తున్నది. బుడమేరు పొంగడంవల్ల నీరవల్లివద్ద ఎనిమిది తూములను పడలడంవల్ల వరవన్నపాలెంవద్ద ఏలూరు కాలువకు గండ్లు పడడంవల్ల వరద ఉధృతమయినదని అనుకొంటున్నారు.

జిల్లా కలెక్టర్, తదితర రెవిన్యూ అధికారులు వరదకు గురియైన ప్రాంతాలలో పర్యటించారు.

అడగొలను, తిప్పనగుంట, ఓగిరాల కాడుమూరులలో పెక్కు ఎకరాలు నీట మునిగినవి. గన్నవరం తాలూకా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎల్. కనకయ్య వీరవల్లి సమితి అధికారి శ్రీ మోహనరావు మొదలైన అధికార అనధికారులు వరదబాధితులు సహాయ కర్యలకు తీసికొంటున్నారు.

నూజివీడు పెద్దచెరువుకు గండి పడడం వలన అయిదు వేల ఎకరాలలో నీరుప్రవేశించింది.

ఈప్రాంతంలో రెండు రోజులుగా తపాలా బట్వాడా కూడా జరగడంలేదు.

భీమవరం

ఇటీవల కురిసిన భారీ వర్షాలవల్ల ఇక్కడ టెలిఫోన్ సంబంధాలు తెగిపోయినవి. దీనివల్ల ప్రజలు చాలా ఇబ్బందిపడుతున్నారు.

బుడమేరు వరద బాధితులకు సత్వర సహాయం

ఆరుగొలనులో జిల్లా కలెక్టర్ హామీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హనుమాన్‌జంక్షన్, అక్టోబర్ 25—ఆరుగొలను గ్రామ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ఎం. రామయ్య మొదలైన ప్రముఖుల విజ్ఞప్తిని పురస్కరించుకొని కృష్ణా జిల్లా కలెక్టర్ శ్రీ సుబ్రహ్మణ్యం నేడు బుడమేరు వరదకు గురి అయిన అడగొలను, తిప్పనగుంట, ఓగిరాల గ్రామాలను సందర్శించారు.

వరదవల్ల పంటలు పూర్తిగా పాడయిపోయినవని రైతులకు శస్త్ర రెమిషన్‌కు ఇప్పించాలని శ్రీ రామయ్య కలెక్టరును అభ్యర్థించారు.

వరద బాధితులకు తమ శక్తి మేరకు తేరుండా సాయం చేయగలమని కలెక్టర్ హామీ చేశారు.

అడగొలను, తిప్పనగుంట గ్రామాలలో వరద నీరు ఇంకా ఉధృతంగానే ప్రవహిస్తున్నది.

జిల్లా కలెక్టర్ హనుమాన్ జంక్షన్‌కూడా వచ్చి ఇక్కడి పరిస్థితి చూశారు ఏ రక్షణ చర్యలు తీసుకోవాలనుకొంటున్నారో వారితో చెప్పి వంతెనలను పెరుగు చేయించగలమని ఆయన తెలియజేశారు.

శ్రీయుతులు ఆలపాటి సత్యనారాయణ, తోట నిరీశ్వరరావు, ఎ. సుబ్బారావు, కె. వి రంగారావుగార్లు కలెక్టర్‌కు పరిస్థితిని వివరించారు.

గన్నవరం తాలూకా తహసిల్దార్ శ్రీ వెంకట్రావు "ఆంధ్రజ్యోతి" విలేకరితో మాట్లాడుతూ తాలూకాలోని 26 గ్రామాలలో 30 వేల ఎకరాలలో పంట నాశనమైనదని అన్నారు.

వాగుల వరద ఉధృతంగా వున్నందువల్ల వైకుంఠ లక్ష్మీపురం, రామన్నగూడెం, రంగయ్యప్పారావుపేటలను వాళ్ళే చేయించి అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

పెదపాడు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ దశరథరామయ్య, ఏలూరు, అప్పనపీడు ప్రాంతాలలో పర్యటించి వరదవల్ల సంభవించిన నష్టాన్ని అంచనా వేశారు.

జిల్లా కలెక్టర్ శ్రీ సుబ్రహ్మణ్యం తహసీల్దార్ శ్రీ వెంకట్రావు తదితర అధికారులు వెంటరాగా ఇక్కడనుంచి గన్నవరానికి వెళ్ళారు.

పంజాబ్ నేషనల్ బ్యాంకి

ఏలూరుశాఖకు శ్రీ జి.ఎస్. రాజు ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఏలూరు, అక్టోబర్ 24— పంజాబ్ నేషనల్ బ్యాంకు ఏలూరు శాఖకు కార్పొరేషన్ మండలి ఉపాధ్యక్షులు శ్రీ జి. ఎస్. రాజు నేటి సాయంకాలం ప్రారంభోత్సవం జరిపారు

ఈ ఉత్సవానికి అనేక మంది పురప్రముఖులు హాజరయ్యారు.

సభలో శ్రీ జి.ఎస్. తందవార్కర్ కూడ పాల్గొన్నారు.

శ్రీరాజు మాట్లాడుతూ ప్రజలు బ్యాంకులలో పొదుపు చేయడంద్వారా దేశ పురోభివృద్ధికి సహాయ పడాలని విజ్ఞప్తిచేశారు

బ్యాంకు మేనేజర్ శ్రీ ఎమ్. ఎస్. సీతారామయ్య స్వాగతం చెబుతూ క్రొత్తగా బ్యాంకులో లాకర్స్ ఏర్పాటు చేశామని ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకొనవచ్చునని చెప్పారు.

"దేశ రక్షణభావం పెంపొందాలి"

—రక్షణమంత్రి శ్రీ చవాన్ ఉద్బోధ

న్యూఢిల్లీ, అక్టోబర్ 25—

ఆయుధాల పరిశ్రమ ప్రాధాన్యం కలదైనప్పటికి దేశాన్ని పరిపుష్టంచుకోవాలన్న దృక్పథం ప్రజలలో పెంపొందడం ముఖ్యమని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న ఇక్కడ రోటరీ క్లబ్ సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు.

చైనా మన దేశంపై దాడిచేసిన సందర్భంలో ప్రజలలో సంఘటితభావం పెల్లుబికినదని, ఆ రోజులలో సమైక్య సౌరభపై నిరంతర కర్షలు కొనసాగినవని ఆ దిశగానే శత్రువు ఆశ్చర్య పడేటంతగా ఈ సమస్య పరిష్కృతమైనదని ఆయన అన్నారు. చైనా వారు మరలిపోవడానికి ప్రజలు ప్రతిఘటించడమే ముఖ్యకారణమన్నారు.

దేశరక్షణశక్తిని ఇనుమడింప జేయడానికి ప్రతి పౌడుడు నిరంతరకృషి చేయాలని, ప్రతివ్యక్తి విజాయితీతో వ్యవహరించడం అలవరచుకొనాలని శ్రీ చవాన్ ఉద్బోధించారు.

శ్రీ ఎం. రామయ్య వరద బాధితులకు పాఠశాల భవనంలో తాత్కాలిక నివాసాన్ని ఏర్పాటు చేశారు.

బందరు - తిరువూరు రోడ్డుపై మూడు అడుగుల నీరు ప్రవహిస్తున్నది. బుడమేరు పొంగడంవల్ల నీరవల్లివద్ద ఎనిమిది తూములను పడలడంవల్ల వరవన్నపాలెంవద్ద ఏలూరు కాలువకు గండ్లు పడడంవల్ల వరద ఉధృతమయినదని అనుకొంటున్నారు.

జిల్లా కలెక్టర్, తదితర రెవిన్యూ అధికారులు వరదకు గురియైన ప్రాంతాలలో పర్యటించారు.

అడగొలను, తిప్పనగుంట, ఓగిరాల కాడుమూరులలో పెక్కు ఎకరాలు నీట మునిగినవి. గన్నవరం తాలూకా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎల్. కనకయ్య వీరవల్లి సమితి అధికారి శ్రీ మోహనరావు మొదలైన అధికార అనధికారులు వరదబాధితులు సహాయ కర్యలకు తీసికొంటున్నారు.

నూజివీడు పెద్దచెరువుకు గండి పడడం వలన అయిదు వేల ఎకరాలలో నీరుప్రవేశించింది.

ఈప్రాంతంలో రెండు రోజులుగా తపాలా బట్వాడా కూడా జరగడంలేదు.

భీమవరం

ఇటీవల కురిసిన భారీ వర్షాలవల్ల ఇక్కడ టెలిఫోన్ సంబంధాలు తెగిపోయినవి. దీనివల్ల ప్రజలు చాలా ఇబ్బందిపడుతున్నారు.

ద్రాక్షారామ మునిసిపల్ కౌన్సిల్ రద్దు

హైదరాబాద్, అక్టోబర్ 25—ఈ నెల 21 వ తేదీనుంచి రెండు సంవత్సరాలపాటు ద్రాక్షారామ మునిసిపల్ కౌన్సిల్‌ను రద్దు చేసినట్టు నేడు వెలువడిన గెజెట్ ప్రకటన తెలుపుతున్నది.

శ్రీ కైరాన్‌పై ఆరోపణలు

న్యాయ విచారణ జరుగగల సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 24— పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్‌పై వచ్చిన ఆరోపణలను గురించి దర్యాప్తుజరపడానికి రిటైర్ అయిన సుప్రీంకోర్టు న్యాయమూర్తిని ఒకరిని నియమించ వచ్చునని తెలుస్తున్నది.

ఈ దర్యాప్తు సమయంలో ముఖ్యమంత్రి రాజీనామా యివ్వవలసిన అవసరం లేదని కూడా తెలుస్తున్నది.

దర్యాప్తు రహస్యంగా జరుగుతుంది. అవసరమైతే న్యాయమూర్తి సాక్షులను విచారించవచ్చును. దర్యాప్తును గురించి ఒకటి రెండు రోజులలో అధికార ప్రకటన వెలువడగలదని అనుకొంటున్నారు.

కిందటి సోమవారం నాడు సంభవించిన తుపానువల్ల కరైకాల్ ప్రాంతంలో హరిజనులకు, కూలర్లకు చెందిన దాదాపు ఒక వెయ్యి ఇళ్ళకు నష్టం కలిగినట్టు కరైకాల్ వార్త.

న్యూయార్క్ కాటన్

న్యూయార్క్, అక్టోబర్ 24

ఓపెనింగ్	...	33.18
క్లోజింగ్	...	33 25

"మంత్రులకు ప్రజలతో సన్నిహితత్వం పెరగాలి"

—శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి సూచన

మద్రాసు, అక్టోబర్ 24—

దేశం రెండు వైపులా శత్రువులను ఎదుర్కొంటున్న ప్రస్తుత పరిస్థితిలో ప్రతిపక్షాలవారు చట్టాన్ని ధిక్కరించే ముందు జాగ్రత్తగా ఆలోచించుకొనాలని మాజీ కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడిక్కడ విజ్ఞప్తి చేశారు.

మద్రాసు జిల్లా కాంగ్రెసు కమిటీ నేటి సాయంకాలం ఇక్కడ ఏర్పాటు చేసిన ఒక బహిరంగ సభలో శ్రీ శాస్త్రి ప్రసంగిస్తూ, ప్రతిపక్షాలు బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని చెప్పారు.

నేడు దేశం ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితిని వారు గుర్తించకపోవడం శోచనీయమని, చైనా దురాక్రమణవల్ల, పాకిస్తాన్ రెచ్చగొట్టడంవల్లనే దేశం ప్రమాదంలో వున్నదని ఆయన అన్నారు.

మాతృభూమి శ్రేయస్సు కోసం అవసరమయిన త్యాగాలను చేయడానికి కాంగ్రెసు వాదులు సిద్ధం కావాలని ఆయన చెప్పారు.

పరిపాలనను మెరుగుపరచడానికి వీలుగా మంత్రులు ప్రజలతో సన్నిహిత సంబంధాలను కలిగి వుండాలని, ప్రజల సాధక బాధకాలను వినడానికి వారానికి ఒక రోజును కేటాయించాలని, ఆ రోజు జరిపే ఇంటర్వ్యూల సమయంలో ప్రభుత్వాధికారులు కూడా హాజరు కావాలని ఆయన సూచించారు.

గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని ప్రజలు ఎక్కువగా వీధవారేనని, ప్రభుత్వం చేపట్టిన పథకాలవల్ల వారికి ప్రయోజనం కలగడం లేదని, అందువల్ల ప్లానింగ్ కమిషన్ తన విధ

"ఉత్పత్తి పెంపుకు కార్మికులలో విద్య అవసరం"

నెల్లూరులో కేంద్ర ఉపమంత్రి శ్రీ పట్టాభిరామన్ వివరణ

నెల్లూరు, అక్టోబర్ 25—పారిశ్రామిక శాంతి పరిశ్రమలో రెండు వర్గాల—యజమానులు, ఉద్యోగులు అత్యుపయోగకృష్టంగా ఆధారపడి వుంటుందని కేంద్ర కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ పి. ఆర్. పట్టాభిరామన్ ఉద్బోధించారు.

కార్మికులను విద్యావంతులను చేయడం ద్వారా పారిశ్రామిక శాంతి నిర్వహణ మరింత సౌహార్దపరగలదని ఆయన అన్నారు.

ప్రాంతీయ కార్మికుల విద్యా కేంద్రానికి మొన్న ఆయన ప్రారంభోత్సవం చేశారు. మునిసిపల్ చైర్మన్ శ్రీ పి. లక్ష్మణగుప్త అధ్యక్షత వహించారు.

జిల్లాలో వివిధ పారిశ్రామిక కేంద్రాలకు చెందిన 18 మంది కార్మిక శిక్షకులు ఈ కేంద్రంలో చేరారు. ఇక్కడ మూడు మాసాలపాటు వీరికి శిక్షణ నిస్తారు

కార్మికులకు, యజమానులకు నిరంతర పోరాటం జరుగుతున్నదని, దీనివల్ల ఉత్పత్తికి ఆటంకం జరుగుతున్నదని శ్రీ పట్టాభిరామన్ చెప్పారు.

ఈ సమస్యా పరిష్కారానికి కార్మికులు విద్యా పథకాన్ని ప్రవేశపెట్టినట్లు ఆయన వివరించారు.

కార్మికుల విద్యా పథకం ప్రాంతీయ డైరెక్టర్ శ్రీ ఎన్. ఎ. ఎం. మూసా స్వాగతం చెబుతూ, హైదరాబాద్‌లో వున్న కేంద్రగత రాష్ట్రంలో యిది రెండవదని అన్నారు.

ఈ పథకం ప్రయోజనాలను, ఆశయాలను ఆయన వివరించారు.

శ్రీయుతులు వై. వెంకటేశ్వర్లు, పి రామకృష్ణయ్య, పి వెంకటసుబ్బయ్య, డి. శేషయ్య, పి లక్ష్మణగుప్త ప్రభృతులు ప్రసంగించారు శ్రీ ఎన్. ఎస్. పరమానందన సమర్పణ చేశారు.

మార్టేరులో కావ్య పఠనం

మార్టేరు, అక్టోబర్ 25 — మార్టేరు దేవస్థానంలో శ్రీ వాళ్ళెడమల్లి వెంకటేశ్వర్లు (దేవస్థాన ట్రస్టీ) ఆహ్వానం "కవితా భూషణుల" శ్రీ వెంపరాల సూర్యనారాయణ శాస్త్రి తమ "శంకర విజయం" కావ్య పఠనం జరిపారు.

పౌరుల తరపున గ్రామ కరణం, దేవస్థానం తరపున శ్రీ పరాంకుశరావు (ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్) శ్రీ శాస్త్రిగారి దంపతులను శాలువాదితో సత్కరించి అలంకరించి తిరువడి రూపాయల పారితోషికం మిచ్చారు.

శ్రీ శాస్త్రి తమకు జరిగిన సన్మానమునకు కృతజ్ఞత వెల్లడించారు.

శ్రీ పరిమి విశ్వనాథం వందన సమర్పణ చేశారు.

శ్రీ అశ్వత్థనారాయణ మృతికి సంతాపం

విజయవాడ, అక్టోబర్ 25—విజయవాడ ఫిలిం ఫాన్సు అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఉల్లిపాటి కటుంబరావు ఈ దిగువ ప్రకటన చేస్తున్నారు:

"త్రిమూర్తి చిత్ర నిర్మాత, ఆంధ్ర ఫిలిం ఛాంబర్ స్థాపకులలో ఒకరు అయిన శ్రీ టి అశ్వత్థనారాయణ మరణించారన్న వార్త తలపెట్టిన శోకమును అందరికీ తీవ్ర సంతాపం కలిగిస్తుంది. ఆయన ఎంతగానో శ్రమించి, కష్టపడి చిత్ర పరిశ్రమకు సంబంధించిన కొన్ని హక్కులు సాధించారు. రాజశ్రీ పిక్చర్స్ నిర్మాతలలో ఒకరుగా ఆయన పెక్కు ఉత్తమ చిత్రాల నిర్మాణానికి దోహదం చేశారు.

"ఆయన మృతి తలపెట్టిన పరిశ్రమకు తీరని లోటు. ఆయన కుటుంబానికి విజయవాడ సినిమా ప్రేక్షకుల సంఘం తరపున నా హృదయపూర్వకమైన సానుభూతి."

పండిత
డి. గోపాలాచార్యులవారి
జీవామృతరి
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

వర్గీకృత ప్రకటనలు

ప్రకటన

రేపే ప్రారంభం

10 సం॥ల అనుభవముతో విజయ దశమి శుభ దినమున శ్రీలక్ష ప్రత్యేకముగా పైపు పైపులు, హిందీలో అనుబంధ శాఖను ప్రారంభించుచున్నాము. అనుభవము కలిగిన ఉపాధ్యాయులు - క్రొత్త పైపు రైటర్లు.

ది మోడరన్ పైపు ఇన్‌స్టిట్యూట్,
రామగోపాల్ పిరి, విజయవాడ-1.

చేనేత పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వ సహాయం

అనకాపల్లి సభలో మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య హామీ

అనకాపల్లి, అక్టోబర్ 25— రాష్ట్రంలో చేనేత పరిశ్రమాభివృద్ధికి ప్రభుత్వం సాధ్యమయిన సహాయాన్ని తప్పక అందజేస్తుందని పరిశ్రమల మంత్రి డాక్టర్ ఎం ఎస్ లక్ష్మీనరసయ్య ఇక్కడ హామీయిచ్చారు

డాక్టర్ లక్ష్మీనరసయ్య 19 వ తేదీ ఇక్కడ విశాఖపట్నం జిల్లా ప్రాథమిక చేనేత సహకార సంఘాల మహాసభకు ప్రారంభోత్సవంచేస్తూ ప్రణాళికా కాలంలో మొదటి మూడు సంవత్సరాలకోసం రాష్ట్రం పడుతున్న ఈ పరిశ్రమకు తక్కువ సొమ్ము కేటాయించిందని చెప్పారు. ప్రణాళికా కేటాయింపులు తక్కువగావున్న విషయాన్ని తాను గ్రహించి, నాలుగవ సంవత్సరానికి కనీసం కోటిరూపాయలైనా కేటాయించవలసిందని ప్రణాళికా మంత్రిని కోరానని చెప్పారు. చేనేత పరిశ్రమాభివృద్ధికి ఎక్కువ నిధులు కేటాయించేటట్లు ప్రభుత్వానికి ఒత్తిడి తీసుకరావలసిందిగా ఆయన చేనేత కార్మికులను కోరారు.

ఆంధ్ర కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ (గుంతకల్లు) అధ్యక్షుడు శ్రీ ఇమనుర్తి వీరభద్రరావు సభాధ్యక్షత అధ్యక్షత వహించారు

శ్రీ ఆర్. హనుమంతరావు స్వాగతోపన్యాసంలో, ప్రణాళికలో కేటాయించిన మొత్తాన్ని వ్యయపరచాలని ప్రభుత్వాన్ని అర్థించారు లేకపోతే చేనేత పరిశ్రమ దెబ్బతింటుందని పేర్కొన్నారు.

శ్రీ ఐ. వీరభద్రరావు ప్రసంగిస్తూ చేనేత పరిశ్రమ ఎదల ప్రభుత్వ ఉదాసీనతపై విరుచుకుపడినారు. ఆ పరిశ్రమాభివృద్ధికి పథకంలో తగిన సహాయం అందచేయాలని కోరారు.

విశాఖపట్నం జిల్లా చేనేత కార్మికుల కార్యదర్శి శ్రీ వై. రామారావు ప్రసంగిస్తూ చీరలు, దోవతుల ఉత్పత్తిని చేనేత పరిశ్రమకు కేటాయించవలసిన అవసరాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి నచ్చజెప్పాలని అర్థించారు. ఆ విధంగా మాత్రమే చేనేత పారిశ్రామికులను, మిల్లు బట్టల పోటీ నుంచి కాపాడవచ్చునని పేర్కొన్నారు.

శ్రీయుతులు ప్రగడ కోటయ్య, అక్కల కోటయ్య, ఆర్. జగన్నాథరావు, పి జోసెఫ్ రెడ్డి (హ్యాండ్‌లూమ్స్ డైరెక్టర్) ప్రభృతులు ప్రసంగించారు

శ్రీ ఆర్. హనుమంతరావు వందన సమర్పణ చేశారు.

నాగార్జున సాహిత్య, సాంస్కృతిక సంఘం

విజయపురి, అక్టోబర్ 25—"నాగార్జున సాహిత్య, సాంస్కృతిక సంఘం" అనుపేర ఒక సంఘాన్ని 450 మంది సభ్యులతో ఇక్కడ స్థాపించారు. ఈ క్రింది వారిని కార్య నిర్వాహక సభ్యులుగా ఎన్నుకొన్నారు.

అధ్యక్షుడు: శ్రీ చిప్పుకుల వెంకటేశ్వర్లు
ఉపాధ్యక్షుడు: శ్రీ ఎం రంగాచారి, కార్యదర్శి: శ్రీ ఎన్. జె నరసింహారావు
సంయుక్త కార్యదర్శి: శ్రీ వి. శ్రీరామశర్మ
కోశాధికారి: శ్రీ కొన్నాదుల చంద్రశేఖరరావు.

ఈ సంఘం ప్రారంభోత్సవ సమావేశం విజయదశమినాడు జరపాలని నిశ్చయించారు.

విజయవాడ కాఫీ టైలర్ కిరాణా అండ్ జనరల్ మర్చంట్స్ అసోసియేషన్ చతుర్థ వార్షికోత్సవ సందర్భంలో (అక్టోబర్ 20 వ తేదీ) తీసిన ఫొటో

దేశరక్షణకు దీక్షా కంకణం

విజయవాడలో భారత సేవక్ సమాజ్ కార్యకర్తలచే

విజయవాడ, అక్టోబర్ 25 — భారత సేవక్ సమాజ్ సమాచార కేంద్రం వారు ఇక్కడ సమావేశమై భారత్ సేవక్‌సమాజ్ ఉపాధ్యక్షులు శ్రీయుతులు కాశాని వెంకటరత్నం (ఎం ఎల్. ఎ) అధ్యక్షతన ప్రభాత్ ఫేరీ జరిపారు తరువాత భారత్ సేవక్‌సమాజ్ కార్యకర్తలు 100 మందికి పైగా ప్రదేశ్ కార్యాలయంనుంచి బయలుదేరి ముఖ్యమైన వీధులగుండా ఊరేగింపు జరిపారు.

తరువాత కార్యకర్తలందరు ప్రదేశ్ కార్యాలయమునందు హాజరై "మాతృభూమి స్వాతంత్ర్యాన్ని ప్రాణాలకు సమగ్రతను కాపాడదానికి, బద్ధతతో దైనా వారిని ఎదుర్కొనెదమని ప్రతిజ్ఞ చేశారు. శ్రీ కాశాని వెంకటరత్నం ప్రసంగిస్తూ దైనావారి దురాక్రమణ ఉద్దేశ్యాని వివరించి మనం అతి జాగ్రత్తగా వుండాలని ఉద్బోధించారు ప్లాన్ ఇన్‌పర్‌మేషన్ సెంటర్ కార్యవర్గం సభ్యులు శ్రీ అప్పికట్ల జోసెఫ్ కార్యకర్తలు చేయవలసిన కార్యక్రమాన్ని వివరించారు.

ప్లాన్ ఇన్‌పర్‌మేషన్ సెంటర్ కార్యదర్శి శ్రీ కె. మాధవరావు వందన సమర్పణ చేశారు.

అండలూరులో కుట్టుపని శిక్షణ కేంద్రానికి ప్రారంభోత్సవం

వీరవాసరం, అక్టోబర్ 25 — అండలూరులో మహిళా మండలి ఆధ్వర్యాన నిర్వహింపబడుతున్న కుట్టుపని కేంద్రానికి శ్రీ కలిదిండి విజయ నరసింహరాజు (వీరవాసరం సమితి అధ్యక్షులు) ఇటీవల జ్యోతిని వెలిగించి ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ తమ్మిడి రామచంద్రరావు (సమితి ఉపాధ్యక్షులు) అధ్యక్షత వహించారు

శ్రీయుతులు కె బలరాముడు (వి. డి వో) సిద్ధాని నాగభూషణం, దూళ్ళబండ పోలిశెట్టి, ఆశీర్వాదం ఈ కుట్టుపని కేంద్రం వైశిష్ట్యాన్ని వివరించారు

శ్రీమతి చిలుకూరి కృష్ణవేణమ్మ వందన సమర్పణ చేశారు.

పల్లెలు : బస్తీలు

తిరువూరు: గాంధీ జయంతి సందర్భంగా భారత గ్రామీణ మహిళా సంఘం తిరువూరు శాఖ వార్షిక సమావేశం జరిగింది. శ్రీమతి డి డి సత్యవతి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంవారు కుటుంబ నియంత్రణ ప్రదర్శనాన్ని ఏర్పాటు చేశారు తర్వాత జరిగిన బహిరంగ సభకు డాక్టరు (శ్రీమతి) వరలక్ష్మి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు నన్నపరాజు కృష్ణయ్య, డి. ఎస్. శర్మ, ఎ వెంకటేశ్వరరావు, పి. దీక్షితులు, కె కృష్ణమూర్తి మాదేపల్లి సుబ్బారావు, ఎం. వెంకటనుయ్యయ, సుకర నీరజ్ బాబు ప్రభృతులు ప్రసంగించారు. శ్రీమతి ఆర్. లీలాదేవి వందన సమర్పణ చేశారు. రాత్రికి బేసిక్ ట్రైనింగ్ స్కూల్, హైస్కూల్ విద్యార్థులు, విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శనలు బహుమతులు ఏర్పాటు చేశారు.

తాడేపల్లిగూడెం: స్థానిక ఉద్యోగులు పట్టణ ప్రముఖుల సమావేశం 21 వ తేదీన తహశీల్దార్ శ్రీ మహమ్మద్ ఇబ్రాహీం అధ్యక్షతన జరిగింది. అసిస్టెంట్ కలెక్టరు పునరుద్ధరించడానికి నిర్ణయించారు. కార్యవర్గాన్ని ఏర్పాటుచేయడానికి శ్రీ ఇబ్రాహీంకు సమావేశంలో అధికార మిచ్చారు.

బందరు: స్థానిక కెమిస్టులు, డగ్గిస్టుల అసోసియేషన్ వర్షసభ్య సమావేశం శ్రీ నాదెళ్ళ కృష్ణశాస్త్రి అధ్యక్షతన జరిగింది సంఘ కార్యకలాపాలను చర్చించారు. వార్షికోత్సవం జరుపుటకు నిర్ణయించారు. సాయిబాబా ఆనందస్వామి జరిగిన ఈ సమావేశమునకు హాజరైన సభ్యులకు శ్రీ కె. ఎ. కె. హెచ్చార్ విందు చేశారు.

కాకినాడ: ఆంధ్ర చేనేత సహకార సంఘం (విజయవాడ) వారిచే ఇక్కడ ఏర్పాటు చేయబడిన చిత్రకళ కేంద్రానికి తూర్పు గోదావరి జిల్లా వరిషత్ అధ్యక్షుడు శ్రీ తోటరామస్వామి (ఎం. ఎల్. సి) 19వ తేదీన ప్రారంభోత్సవం చేశారు. బిజినెస్ మేనేజర్ శ్రీ జి సూర్యం సదస్యులకు స్వాగతం చెప్పారు. చేనేత బట్టలకు ప్రోత్సాహం ఇవ్వవలసిందిగా శ్రీ రామస్వామి విజ్ఞప్తి చేశారు శ్రీ బి. వి. నరసింహం వందన సమర్పణ చేశారు.

నరసాపురం: నరసాపురం కళాశాల విద్యార్థి సంఘానికి శ్రీయుతులు పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్ వి. జి. మోహనరావు ఇటీవల ప్రారంభోత్సవం చేశారు సభకు ప్రిన్సిపాలు డాక్టర్ శ్రీపాద గోపాల కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. శ్రీ ఎన్. సి. ఎన్ రంగాచారి స్వాగతం చెప్పారు. శ్రీ మోహనరావు సాంకేతిక వృత్తి విద్యల ప్రాముఖ్యతను వివరించారు డాక్టర్ గోపాలకృష్ణమూర్తి క్రమశిక్షణను గురించి మాట్లాడారు ద్వారకా సంఘం కార్యదర్శి శ్రీ పి రంగయ్యప్పారావు. వందన సమర్పణ చేశారు.

కర్నూలు: స్థానిక బ్లూస్ క్రికెట్ క్లబ్ వార్షిక వర్షసభ్య సమావేశం పదవ తేదీన జరగబడి శ్రీ ఇ కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు 1963 64 సంవత్సరానికి ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు: శ్రీయుతులు ఇ కృష్ణమూర్తి (అధ్యక్షుడు), కె. ద్వారకానాథ్, బి రామలింగారెడ్డి (ఉపాధ్యక్షులు), ఎన్ జి రెడ్డి (గౌరవ ప్రధాన కార్యదర్శి), వి. నాగిరెడ్డి (గౌరవ కోశాధికారి), మాజీ కార్యదర్శి శ్రీ కె. ద్వారకానాథ్ సేవలను ప్రస్తుతిస్తూ ఒక తీర్మానం చేశారు.

ఆదోని వార్తలు

విద్యుచ్ఛక్తి కోత నిబంధనలు తొలగించగలమని మంత్రి శ్రీ ఎ. సి. వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఆదోని, అక్టోబర్ 25— విద్యుచ్ఛక్తి కోత నిబంధనలను తొలగిస్తామని, రేట్లు కూడా తగ్గించడానికి ప్రయత్నిస్తామని ఒడ్డేకి పెరడానికి అనుమతిస్తామని రాష్ట్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ ఎ సి సుబ్బారెడ్డి వివరించారు.

ఆదోని మూనె మిల్లుల సంఘంవారు శ్రీ సుబ్బారెడ్డి ఇక్కడకు వచ్చిన సందర్భంలో సభ ఏర్పాటు చేశారు.

మూనె పారిశ్రామిక సంఘం అధ్యక్షులు శ్రీ డి. జి కృష్ణమూర్తి శ్రేష్ఠి శ్రీ సుబ్బారెడ్డి బహుముఖ సేవను కొనియాడారు ఈ సంవత్సరం మార్చి నెల నుంచి టారిఫ్ రేట్లను రెట్టింపు చేశారని. విద్యుచ్ఛక్తి కోత మొదలగునవి అదికోతకు భంగం కలిగిస్తున్నవని, మైసూరు రాష్ట్రంలో శిస్తు రేట్లు తక్కువని, ఇక్కడ ముడి సరుకులు మైసూరు రాష్ట్రానికి ఎగుమతి అవుతుండడంవల్ల అన్యాయంగా దెబ్బ తగులుతున్నదని, ప్రభుత్వం కొత్త పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి రేట్లు తగ్గిస్తామన్న వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని 10 సంవత్సరాల వరకు విద్యుచ్ఛక్తి సవ్యయ చేయాలన్న ఒడంబడిక తప్పక తప్పుకోవాలని విజ్ఞప్తి చేశారు

శ్రీ సుబ్బారెడ్డి సమాధానమిస్తూ, విద్యుచ్ఛక్తి కోత నిబంధనను తొలగిస్తామని, రేట్లు తగ్గించడానికి ప్రయత్నిస్తామని, ప్రణాళిక లక్ష్యాలను పూర్తిగా సాధించడానికి పరిపాలనా యంత్రాంగాన్ని పటిష్ఠం చేయడం జరుగుతుందని వివరించారు.

ఆనకట్టకు ప్రారంభోత్సవం

కర్నూలు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ మద్దూరి సుబ్బారెడ్డి అధ్యక్షతను హోళగుంది తాలూకాలోని "మారలమడికి" గ్రామంలో క్రొత్తగా నిర్మించిన మైనర్ ఇరిగేషన్ ఆనకట్టకు మంత్రి శ్రీ సుబ్బారెడ్డి ప్రారంభోత్సవం చేశారు

శ్రీ సుబ్బారెడ్డికి పౌర సన్మానం

పురపాలనలో జాప్యాలు కూడదని, తగు సంస్కరణలు గావించి ప్రజల మన్ననలను పొందాలని శ్రీ ఎ సి. సుబ్బారెడ్డి ఆదోని మునిసిపల్ కౌన్సిలర్లను ఏర్పాటు చేసిన సన్మాన సభలో ఉద్బోధించారు

పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ ఆర్ సుబ్బయ్యశ్రేష్ఠి మంత్రి శ్రీ సుబ్బారెడ్డికి సన్మాన పత్రం సమర్పించారు.

పురపాలక సంఘం సభ్యులను శ్రీ శ్రేష్ఠి మంత్రికి పరిచయం చేశారు.

శ్రీ సుబ్బారెడ్డి తమకు చేసిన సన్మానానికి కృతజ్ఞత తెలుపుతూ, మునిసిపల్ పరిపాలన చాలా కష్టమైనదని, మునిసిపల్ పరిపాలనా సూత్రాలలో కొన్ని మార్పులు చేయాలని పరిపాలన [illegible] కొనాలని, గ్రామాభివృద్ధి విషయాలలో [illegible] కూడదని, ముఖ్యంగా కమిషనరు, చైర్మన్ కలిసి కట్టుగా మెలగాలని ఉద్బోధించారు

పురపాలనలో జాప్యాలు వస్తాయి. చిక్కులకు, అసౌకర్యానికి కారణమవుతాయని ప్రజాప్రయోజనాలను గుర్తించి సమస్యలను పరిష్కరించుకోవాలని ప్రజల మన్ననలను పొందడానికి సమర్థత, శుద్ధమైన పరిపాలన అవసరమని శ్రీ సుబ్బారెడ్డి వివరించారు

తాలూకా ఎన్. జి వో. ల సంఘం సమావేశం

ఆదోని తాలూకా యన్ జి వో ల సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగింది. రాష్ట్రకార్యదర్శి శ్రీ సత్యనారాయణ సంఘం సాధించిన అంశాలను వివరించారు.

కరువు భత్యమును రు 10 లు చొప్పున పెంచాలని, యింటి అద్దె అలవెన్సులు తాలూకా బ్లాకు కేంద్రాలకు విస్తరింపజేయాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

జిల్లా సంఘం అధ్యక్షులు శ్రీ డి యస్ నాయుడు అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. శ్రీ ఆంజనేయులు జాతీయ గీతం పాడారు.

కవి సన్మానం

శ్రీమాన్ నందూరి వెంకట రామకృష్ణమాచార్యులు గారికి ఆదోని కళాశాల అవరణలో "ఆదోని సాహిత్య సమితి" వారు. ఆదోని కళాశాల తెలుగు భాషా సమితివారు ఇటీవల సన్మానం చేశారు.

సన్మాన సభకు విద్వాన్ తంగిరాల రామమూర్తి అధ్యక్షత వహించారు.

సాహితీ సభకు శ్రీ టి. జి. కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు.

శ్రీ రాణి సత్యనారాయణ (కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు) శ్రీ నందూరు వారిని పరిచయం చేశారు. కళాశాల తెలుగు భాషా సమితివారు శ్రీ నందూరు వారికి కాశ్మీర్ శాలువను కప్పి సన్మానించారు కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ తంగిరాల రామమూర్తి, శ్రీ లక్ష్మణరెడ్డి గారలు శ్రీ రామకృష్ణమాచార్యుల గారికి సన్మాన పత్రాలు తదిని సమర్పించారు.

శ్రీ రామకృష్ణమాచార్యులు ఆంధ్ర వాఙ్మయాన్ని గురించి ఉపన్యసించారు.

"విశిష్టమేళల"-"కారాతోరణము" మొదలగు స్వీయ కవితలను ఆయన గానం చేశారు.

కొత్తగూడెంలో యువజన సమాజ్ ప్రారంభోత్సవం

కొత్తగూడెం, అక్టోబరు 25— కొత్తగూడెం కాలరీస్ యువజన సమాజ్‌కు 15వ తేదీన ఇక్కడ సి. ఇ ఆర్. క్లబ్ లో ప్రముఖ రచయిత శ్రీ పడాల రామారావు ప్రారంభోత్సవం చేశారు.

కాలరీస్ ఉద్యోగులు బ్రహ్మాండమైన ఆడిటోరియమును ఏర్పాటు చేసుకున్నందుకు శ్రీ రామారావు ప్రశంసించారు. నాటక రంగాన్ని అభివృద్ధి చేసుకోవడానికిగల అవకాశాలను వ్యవయోగం చేసుకోవలసిందిగా ఆయన ఉద్బోధించారు

అంతకుముందు యువజన సమాజ్ అడ్‌హాక్ కమిటీ అధ్యక్షులు శ్రీ ఎస్ సోమరాజు అతిథులకు స్వాగతం చెప్పారు కార్యదర్శి శ్రీ జి. కమలాకరరావు నివేదిక చదివారు. కాపన సభ్యుడు శ్రీ వర్సా సత్యనారాయణ ప్రసంగిస్తూ రాజకీయ ప్రమేయం లేకుండా విశాల ప్రాతిపదికపై సమాజాన్ని అభివృద్ధి పరచవలసిందిగా సలహా యిచ్చారు.

ఉపాధ్యక్షుడు డాక్టర్ నారాయణమూర్తి వందన సమర్పణ చేశారు. వినోద ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

మిత్ర కళాసమితి ఏర్పాటు

కొత్తగూడెం, అక్టోబర్ 25 — యువ కళాకారులకు తగిన ప్రోత్సాహ మివ్వడానికి కళాభ్యున్నతి సాధనకు, స్థానిక కళాకారులు ఇటీవల ఇక్కడ శ్రీ పడాల రామారావు అధ్యక్షతన సమావేశమై "మిత్ర కళా సమితి" అనుపేర ఒక కొత్త సంఘాన్ని ఏర్పాటు చేశారు.

కళా, సాంస్కృతుల అభ్యున్నతి సాధనకు యువ కళాకారులకు తగిన ప్రోత్సాహ మివ్వాలని శ్రీ బి. కమలాకరరావు విజ్ఞప్తి చేశారు.

శ్రీయుతులు రామకృష్ణారావు (కార్యదర్శి) ఎ ఆర్ కె. శర్మ, టి శ్యామలరావు, ఆంజనేయులు (సభ్యులు) గారలతో అడ్‌హాక్ కమిటిని ఎన్నుకొన్నారు.

పాలేరులో జాతీయ సమైక్యతా వార్షికోత్సవం

పాలేరు, అక్టోబర్ 25— ఖమ్మంజిల్లా పాలేరులో జాతీయ సమైక్య వార్షికోత్సవానికి జిల్లా కలెక్టర్ శ్రీ ఎం. అనసూయమ్మగారి 15 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు కలెక్టర్ ఈ సందర్భంలో ప్రసంగిస్తూ రక్షణ, కృషిలో ప్రజాశక్తిని పాత్రను వివరించారు. జాతీయ సమైక్యత పెంపొందించవలసిన అవసరాన్ని ఆయన పక్కాజేశారు. వ్యవసాయోత్పత్తి పెంపొందించ వలసిందిగా ఆయన గ్రామస్తుల సహకారాన్ని కోరారు.

శ్రీయుతులు ఎం. ఎ. రషీద్ (డిప్యూటి కలెక్టర్) రామకోటేశ్వర్ (ఖమ్మం) రామచంద్రయ్య, భుజంగరెడ్డి ప్రసంగించారు.

శ్రీ బి వి. ఎల్. నరసింహారావు (బి. డి వో) వందన సమర్పణ చేశారు.

విజయవాడ, అక్టోబర్ 25— జిల్లాలోని జాతీయ ట్రేడ్ యూనియన్ అనుబంధ సంస్థల ప్రతినిధులు ఇటీవల ఇక్కడ డాక్టర్ కోనేరు మధుసూదనరావు అధ్యక్షతను సమావేశమై జిల్లా కౌన్సిల్‌ను ఎన్నుకొన్నారు.

శ్రీయుతులు పి రామకృష్ణారెడ్డి (అధ్యక్షుడు), నయీద్ అప్పలస్వామి, చొప్పరపు సుబ్బారావు (ఉపాధ్యక్షులు), బోతిన చిన్న (కార్యదర్శి), పి. రామనుంజరం (సంయుక్త కార్యదర్శి), కె. రామసుబ్బారావు (కోశాధికారి) గారలతో కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

రైతులకు ఎరువుల పంపిణీ

సక్రమంగా జరపడానికి శ్రీకాకుళం కలెక్టర్ సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాకుళం, అక్టోబర్ 25— రైతులతో సహకార సంఘాలద్వారా ఎరువుల పంపిణీ జరపడంలో అడ్డుపడేవారు సమాచారం తెలియజేయవలసి, వారి దుష్టచర్యలు అహరోత్పత్తికి అంతరాయం కలిగిస్తున్నాయని శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ శ్రీ ఎన్. కె మురళీధరరావు అన్నారు.

శ్రీ మురళీధరరావు యిటీవల ఇక్కడ జిల్లా పరిషత్ ఒకటవ, రెండవస్థాయి సంఘాల సమావేశానికి అధ్యక్షత వహించిన సందర్భంలో ప్రసంగిస్తూ. జిల్లా మార్కెటింగ్ సొసైటీ, ప్రాథమిక సహకార సంఘాలద్వారాను రైతులకు సప్లయి చేయబడే ఎరువులు వారికి అందడంలేనట్టు కనబడుతున్నట్లు అనేక ఫిర్యాదులు అందాయని చెప్పారు. ఒక డివ్యూటీ తహశీల్దారు, ఒక సమితి ఉద్యోగి గ్రామాలకువెళ్లి, రైతులకు ఎరువులు పంపిణీచేస్తే బాగుంటుందని ఆయన అభిప్రాయం వెలిబుచ్చారు.

రైతులకు సకాలంగా ఎరువులు పంపిణీ కావడానికి అవసరమైన నిబంధనలలో మార్పు చేయడానికిగాను కలెక్టర్ జిల్లా పరిషత్ చైర్మన్‌తో సంప్రదించి ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేయాలని రెండవస్థాయి సంఘం తీర్మానించింది. వరి, జొన్న, అపరాలు, విత్తనాలు కొనుగోలు చేయడానికి స్థాయిసంఘంవారు $ 63 000 రూపాయలు కేటాయించారు పశుగ్రాసం విత్తనాలు కొనుగోలుకు 9600 రూపాయలు కేటాయించారు.

ఆమదాల వలస, బొబ్బిలి, సీతానగరం పంచదార ఫ్యాక్టరీలకు వెళ్లే రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం తయారుచేసిన బృహత్తర ప్రణాళికను ఒకటవ స్థాయి సంఘం పరిశీలించింది ఈ సందర్భంలో జరిగిన చర్చలో శ్రీ లక్ష్మణదాసు (ఎం ఎల్. ఎ) జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు పాల్గొన్నారు.

నరసన్నపేట, పరిజిల్లా బ్లాకులలో గృహనిర్మాణ పథకాలను గురించి కలెక్టర్ వివరించి, ఇల్లు లేనివారికి సగదు చెల్లించడానికి కంటే కాలాధికారులద్వారా గృహనిర్మాణాలు చేయించడానికి కలెక్టర్ హామీ యిచ్చారు.

ఆకాశవాణి

ఆదివారం, అక్టోబర్ 27

(శక 1885 కార్తీక 5)

విజయవాడ

357.1 మీ. (840 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం. 6-35 ప్రసార విశేషాలు, 6-40 ఆంగ్లంలో వార్తలు. 6-45 భక్తిరంజని: ప్రార్థన గీతములు రత్నం, లక్ష్మీ విశ్వనాథం, జగన్నాథాచారి. 6-55 సూక్తి ముక్తావళి. 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత శకలు. 7-30 అమరవాణి (హైదరాబాద్ మంచి రిలే) 7-45 కాకతరిని ఆడవారివలం: నాదస్వరం. 8-00 ఆంగ్లమున వార్తలు. 8-15 దేశభక్తి గీతాలు. 8-30 పాలవెల్లి: పిల్లల కార్యక్రమం. మ॥ 12-30 చిల్లా కృష్ణమూర్తి శాస్త్రి 1-00 రంగవల్లి (హైదరాబాద్ మంచి రిలే). 1-50 తెలుగులో వార్తలు. 3-00 హైదరాబాద్ ఎ వలె. సా॥ 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు. 6-15 నేటి విశేషం. 6-20 గ్రామస్థుల కార్యక్రమం బృహన్నల విజయం: కర్ణ కాలక్షేపం: నెల్లూరు నగరజనకమారి. 7-00 తెలుగులో వార్తలు. 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 అరిజ్జల అభిప్రాయం. 7-45 జయీభవ. సంగీత రూపకం రచన: విజయమూరి శేషరామారావు: సమర్పణ: పాలగుమ్మి పద్మరాజు. 8-15 ప్రకటనలు. 8 30 ఢిల్లీ నుంచి రిలే. 8-40 ఫిల్మ్ సంగీతం. 8-55 నేటి విశేషాలు. 9-00 ఆంగ్లమున వార్తలు. 9-25 ఈ నెల పాట. 9-45 లలిత సంగీతం: ఎమ్. వి నాగరాజు. 10-00 జిల్లా కృష్ణమూర్తిశాస్త్రి. 10-30 ఆంగ్లమున వార్తలు. 10-35 వాతావరణ సూచన. జన గణ మన: ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి

89.42 మీ. (3,350 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె. 8-00 హైదరాబాద్ ఎ వలె. 8-30 కె. షష్ఠి ఎస్ ఎల్. ఎస్ శాస్త్రి: వయోలిన్, షణ్ముఖ సుబ్బారావు: మృదంగం. మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె. 2-10 చి. బి వైద్యనాథ భాగవతర్. 2 20 హైదరాబాద్ ఎ వలె. సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె. 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తెలుగులో వార్తలు. 7-15 గ్రామస్థుల కార్యక్రమం. 7-30 హైదరాబాద్ ఎ వలె. 8-45 సంగీత రూపకములనుంచి పాటలు. 8-55 హైదరాబాద్ ఎ వలె. 9-25 వి రామ సింగీతం 9-30 హైదరాబాద్ ఎ వలె. 9-45 సంగీత మృతం: పింజమూరి వరదరాజ అయ్యంగార్. 10-30 హైదరాబాద్ ఎ వలె. 10-35 వాతావరణ సూచన. జన గణ మన: ప్రసార సమాప్తి.

మద్రాస్ - ఎ

416 - 7 మీ. (720 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-45 మంగళగానం. 7-06 ఈ మాసపు పాట. 7-30 చిత్రగానం. 8-15 ఎస్. ఎల్. గ

తిరువూరులో కుటుంబనియంత్రణ శిక్షణ శిబిరం

భారత్ సేవక్ సమాజ్ ఆధ్వర్యాన

తిరువూరు, అక్టోబర్ 25 — భారత్ సేవక్ సమాజ్ ఆధ్వర్యాన 16 వ తేదీ నుంచి 18 వరకు తిరువూరులో జరిగిన కుటుంబ నియంత్రణ శిక్షణ శిబిరానికి డాక్టర్ హెచ్ యం. రావు (కృష్ణాజిల్లా మెడికల్ ఆఫీసరు) ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ రేపాల బుచ్చిరామయ్యశ్రేష్ఠి జాతీయ పతాకావిష్కరణ చేశారు. తర్వాత జరిగిన బహిరంగ సభకు కానసత్యులు శ్రీ పేట బావయ్య అధ్యక్షత వహించారు భారత్ సేవక్ సమాజ్ రాష్ట్రశాఖ ఉపాధ్యక్షులు శ్రీ కాశాని వెంకటరత్నం (ఎం. ఎల్. ఎ) స్వాగతం చెపుతూ, కుటుంబ నియంత్రణ ప్రచార కార్యక్రమాన్ని వివరించారు.

డాక్టర్ హెచ్ యం. రావు సభను ప్రారంభిస్తూ జనాభా అభివృద్ధి దేశసంపదల పెంపుదలతో సమాన స్థాయిలో మాత్రమే జరగాలని, లేనిచో దేశాభివృద్ధి కుంటుపడుతుందని వివరించారు. ఆరోగ్య విధానాల దృష్ట్యా, ఆర్థిక సూత్రాలదృష్ట్యా కుటుంబ నియంత్రణ అవశ్యకతమ తెలియజేశారు.

శ్రీ రేపాల బుచ్చిరామయ్యశ్రేష్ఠి పంచవర్ష ప్రణాళికలలో కుటుంబ నియంత్రణకు ప్రాధాన్యత విశాల దృక్పథముతో, దూరదృష్టితో కల్పించబడిందని చెప్పారు. బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ డి యస్. శర్మ తమ ప్రసంగంలో కుటుంబ నియంత్రణను గ్రామాలలో ప్రచారం చేయవలసిన అవశ్యాన్ని వివరించారు. కుటుంబ క్షేమానికి, దేశశ్రేయోభాగ్యానికి కుటుంబ నియంత్రణ అవసరమని తెలియజేశారు భారత సేవక సమాజ కృష్ణాజిల్లా అధ్యక్షులు శ్రీ వై. శ్రీరామమూర్తి శిబిర కార్యక్రమమును వివరించారు

శ్రీ పేట బావయ్య ప్రసంగిస్తూ ఈ శిక్షణ శిబిరాన్ని తిరువూరు ప్రాంతంలో ఏర్పాటు చేసినందుకు భారత్ సేవక్ సమాజ్‌వారిని అభినందించారు కార్యకర్తలు శిబిరలక్ష్యాలను సాధించడంలో శక్తివంచన లేకుండా కృషి చేయుటద్వారా దేశానికి సేవచేయాలని ఉద్బోధించారు.

కుష్ఠు నివారణకు గాంధిస్మారక సంస్థ చేస్తున్న కృషి

బొబ్బిలి సభలో వివరణ

బొబ్బిలి, అక్టోబర్ 25 — బొబ్బిలి గ్రామీణ ప్రాంతం ప్రజలను కుష్ఠువ్యాధి నుంచి కాపాడడానికి ఏర్పాటు చేయబడిన వ్యాధి నివారణ చికిత్సాకేంద్రం దేశంలోనే వప్రథమ మైనదని, జాతీయ దృక్పథంతో దాని అభివృద్ధికి ప్రణాళికచేసి కృషిపై ఆ కేంద్రం విజయం పొందడం ఆధారపడి వున్నదని గాంధిస్మారక కుష్ఠు నివారణ సంస్థ రైజర్డర్ డాక్టర్ ఆర్. వి. వర్డేకర్ ఇటీవల ఇక్కడ వివరించారు.

శ్రీ వి అచ్యుతరావు అధ్యక్షతన జరిగిన ఒక బహిరంగ సభలో డాక్టర్ వర్డేకర్ ప్రసంగిస్తూ పూర్వం కుష్ఠువ్యాధి చికిత్సా విధానాన్ని గాంధీ స్మారక కుష్ఠు నివారణ సంస్థ స్థాపించిన తర్వాత వ్యాధి నివారణకు గైకొనబడుతున్న కృషిని వివరించారు.

వివిధ వయస్సుగల వారికి ఏడు సంవత్సరాల పాటు ఈ కొత్త మందు యివ్వడం ద్వారా వ్యాధి నిరోధాకి ముందుగానే తగు తర్యలు గైకొనడం ఈ కేంద్రం లక్ష్యమని కూడా ఆయన చెప్పారు.

శ్రీయుతులు ఏ రామిస్వామినాయుడు, ఎ గంగయ్య (మునిసిపల్ చైర్మన్) కూడా ప్రసంగించారు.

డాక్టర్ వర్డేకర్ ఈ సందర్భంలో ఒక శిక్షణ శిబిరానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ కేంద్రం క్రింద గల వివిధ గ్రామాలనుంచి దాదాపు వందమంది ప్రతినిధులు హాజరయ్యారు

బొబ్బిలిలో ప్రధాన కార్యాలయం గల ఈ కేంద్రానికి డాక్టరు బి ఎస్. ముఖర్జీ అధిపత్యం వహిస్తారు. ఈ కేంద్రం నిర్వహణకు మొత్తి సంవత్సరం 140 వేల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేశారు.

ధరవరలు

విజయవాడ-ధాన్యం ధరలు

విజయవాడ, అక్టోబర్ 25—

75 కిలో గ్రాం.

ఎస్. టి టి ధాన్యం	
అక్కుళ్ళు ధాన్యం	31-50

బియ్యం ధరలు

100 కిలో గ్రాం.

అక్కుళ్ల బియ్యం	64-00

కొబ్బరికాయల (1000)

విజయవాడలో కొత్తవి	200-00
పాతవి	242-00
రాజమండ్రిలో కొత్తవి	180-00
పాతవి	225-00
అమలాపురంలో కొత్తవి వెయ్యి	175-00
పాతవి	220-00
పాలకొల్లులో కొత్తవి	185-00
పాతవి	234-00



కార్మికుల ప్రాంతీయ విద్యా ఉపకేంద్రానికి కేంద్ర ఉపమంత్రి శ్రీ సి ఆర్. పట్టాభిరామన్ ఇటీవల నెల్లూరులో ప్రారంభోత్సవం చేసినప్పటి ఫొటో

గుంటూరు మునిసిపల్ ఎన్నికలు

మరి అయిదు వార్డులకు సిటిజన్సు ఫ్రంటు అభ్యర్థుల నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుంటూరు, అక్టోబర్ 25— గుంటూరు పురపాలక సంఘం ఎన్నికలలో పోటీచేసే నిమిత్తం సిటిజన్స్ ఫ్రంటు మరి అయిదు వార్డులలో తన అభ్యర్థుల పేర్లను ప్రకటించింది.

ఇది వరలో 18 వార్డులకు మూడు రిజర్వుడు స్థానాలతో సహా 21 మందిని నిర్ణయించడం జరిగింది,

నేడు ఈ క్రింది వార్డులకు కింద పేర్కొన్న అభ్యర్థులను నిర్ణయించారు.

5 వ వార్డు: శ్రీ మల్లాది వెంకయ్య; 15 వ వార్డు: సయ్యద్ అలీ; 16 వ వార్డు వి. దేవియల్; 27 వ వార్డు; శ్రీ టి. విశ్వనాథం; 31 వ వార్డు: శ్రీ వి. శివరామయ్య.

గోరా సత్యాగ్రహం

వినోబా భావే లేఖకు ఆయన సమాధానం

విజయవాడ, అక్టోబర్ 25— హైదరాబాద్‌లో ఇటీవల మంత్రుల ఆడంబరాలకు వ్యతిరేకంగా సత్యాగ్రహం చేసిన పర్యోదయ నాయకులు శ్రీ గోరా, తమకు ఆచార్య వినోబా భావే వ్రాసిన లేఖపై ఈ క్రింది విధంగా ప్రకటిస్తున్నారు:

"ఆంధ్ర పదేశ్ ముఖ్యమంత్రి అధికార నివాసం "గ్రీన్‌లాండ్స్" ఎదుట గత మాసంలో చేసిన సత్యాగ్రహం గురించి ఆచార్య వినోబా భావే నాకు వ్రాసిన లేఖయందు వెల్లడించిన అభిప్రాయాలు ఒక ప్రత్యేక దృష్టిని అనుసరించి వున్నవి గాంధీజీ సత్యాగ్రహ విధానమందు సంప్రదింపులతోపాటు పికెటింగు, కావ నోల్లంఘన కార్యక్రమాలకు కూడ స్థానం కలదు కాని అస్త్రాస్త్రాలు వృద్ధి పొందిన ఈ యుగంలో గాంధీ సత్యాగ్రహ రీతియందు మార్పు కావలెనని వినోబా అభిప్రాయం అందుచేతనే వారు చేపట్టిన భూదాన కార్యక్రమాలను ఈ 12 సంవత్సరాల బట్టి పాదయాత్రకే పరిమితం చేశారు కాని అనుభవంలో పాదయాత్ర ప్రచారం తగినంత శక్తివంతం కాలేక పోతున్నది.

"అయితే, ఏ కార్యక్రమంలోనైనా పికెటింగు, కావనోల్లంఘనం అంగీకరించే ముందు వినోబాజీ చాలా సంకోచమును వెలిబుచ్చుతున్నారు. గత మాసంలో "గ్రీన్‌లాండ్స్" ముందు జరిగిన సత్యాగ్రహమునకు కూడా ఈ సంకోచాన్నే ఆయన వెలిబుచ్చారు కాని అంతకుమించి ఆక్షేపణ లేదు

"సమస్వామిక విధానంతో ఆర్థిక సమానత్వమును సాధించవలెనంటే ప్రజాప్రతినిధులు నిరాడంబరతను అవలంబించవలెనని ఐదు, ఆరు సంవత్సరాలుగా మేము కొంతమంది ప్రచారం చేస్తూ, కార్యక్రమాలను తీసుకుంటూనే ఉన్నాము గత సంవత్సరం సేవాగ్రామం నుంచి ఢిల్లీ వరకు జరిపిన పాదయాత్ర ఈ కార్యక్రమములో భాగమే "గ్రీన్‌లాండ్స్" ముందు పికెటింగు ప్రారంభించుటకు మూడు నాలాలు ముందుగానే ఒక దీర్ఘ లేఖను నాలుగు రోజులు ముందుగా రెండవ లేఖను నేను ముఖ్యమంత్రికి వ్రాశాను. వాటికి సమాధానం లేక పోవుటచేతనే ప్రకటించిన తేదీన గాంధీజీ పద్ధతి ప్రకారం పికెటింగు ప్రారంభించాము ప్రజా ప్రతినిధుల ఆడంబరాలకు వ్యతిరేకంగా తగురీతిని సత్యాగ్రహం చేయవలెనంటే మేము "గ్రీన్‌లాండ్స్ ఎదుట చేసిన సత్యాగ్రహం అతి మర్యాదగమ. గౌరవముగమ జరిగినదని ఒప్పుకొనక తప్పదు.

"మంత్రులు, కానన సభ్యులనుంచి ఇటు ఎన్నికలలో ఏర్పడిన సంబంధాలు, సహకార సంఘాల సభ్యులవరకూ నిరాడంబరజీవన కార్యక్రమం విస్తృతం చేసి ప్రజలకు, తమ ప్రతినిధిగల ప్రస్తుత సంబంధాలను పరిశుద్ధి ప్రజాస్వామికమను బలపర్చుటకు ఈ కార్యక్రమమును రూపొందించ దలచినాము.

"మా కార్యక్రమములో మొదట సంప్రదింపులు. వాటిలో కార్యం నెరవేరకపోతే పికెటింగు, కానసోల్లంఘనములను తీసుకొనెము. ఇందులకై నవంబర్ రెండు, మూడు తేదీలలో విజయవాడ, పటమటలోని నాస్తిక కేంద్రమందు కార్యకర్తలు సమావేశమవుతున్నారు. గత మాసంలో "గ్రీన్‌లాండ్స్" ఎదుట జరిగిన సత్యాగ్రహ సమయమందు ఆంధ్ర ముఖ్య మంత్రి వాగ్దానం చేసిన రీతిగా డిసెంబర్ మాసాంతము నన "గ్రీన్ లాండ్సు" నుంచి మారి ఈ కార్యక్రమమునకు తోడ్పడు దురక్షకింస్తున్నాము ఆచార్య వినోబా భావే సూచించినట్లు ఆంధ్ర ముఖ్యమంత్రి "గ్రీన్‌లాండ్సు"ను వదలిపెట్టవలెనని నేనూ ఆశిస్తున్నాను. అది నెరవేరనిచో విస్తృతపరచబడుతున్న సత్యాగ్రహ కార్యక్రమంలో ఆంధ్ర ముఖ్యమంత్రి భవనం ముందు కూడ తరిగి పికెటింగు ప్రారంభించవలసి ఉంటుంది."

విశాఖపట్టణంలో భారీవర్షాలు

పంటలకు విపరీత నష్టం

విశాఖపట్టణం, అక్టోబర్ 25— తుపాను భారీ వర్షాలవల్ల తూర్పు కోస్తాలో రైలు ప్రయాణాలకు ఆంతరాయం కలిగింది

వర్షపునీటి ప్రవాహంవల్ల వాల్తేరుకు దక్షిణాన గోపాలపట్నం, కొత్తపాలెము మధ్య రైళ్ళు నెమ్మదిగా నడుస్తున్నాయి.

ఈ వాతావరణం ఇలాగే కొనసాగే పక్షమున్నూ ఈ ప్రాంతాలలో గండి పడవచ్చునని అనుకొంటున్నారు డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ ప్రభింగర్ సింగ్. ఇతర రైల్వే అధికారులు మొదటినుంచి ఈ ప్రాంతలో జాగ్రత్తలు తీసుకొంటున్నారు.

రైళ్ళ ప్రయాణాన్ని ఈ స్థలం వద్ద డివిజనల్ ఇంజనీయర్ శ్రీ వెంకటరావు స్వయముగా పరిశీలిస్తున్నారు. గూడ్సు బండ్లను నిలిపివేశారు.

ఇక్కడకు 40 మైళ్ళ దూరంలో దక్షిణ రైల్వేలోవున్న అయ్యవరం పనిపంలో ఒక వంతెన నీటిలో మునిగిపోయినట్లు వచ్చిన వార్తను అగ్నేయ రైల్వే అధికారులు నిర్ధారణ చేయలేక పోతున్నారు.

ఈ వార్త నిజమయ్యే పక్షంలో దూరం వెళ్ళే రైళ్ళకు నిరవధికంగా ఆటంకం ఏర్పడుతుంది.

విమానాశ్రయం ప్రాంతంలో నీరు ఎగతన్ని "రన్‌వే" మునిగిపోవడంవల్ల హైదరాబాద్ విమానం సర్వీసును నిన్న నిలిపివేశారు.

నిన్న ఉదయం కూడా విస్తారంగానే వర్షం కురిసింది. మొన్న ఉదయం నుంచి నిన్న ఉదయం 8.30 గంటలవరకు దాదాపు పది దుక్కుల వర్షం కురిసింది. నిన్న ఉదయం వరకు జరిగిన గత 36 గంటలలో మొత్తం 27 దుక్కుల వర్షం పడింది.

మొన్న రాత్రి కురిసిన కుంభవృష్టికి తాడికొండ వీధులలో తొడలలోతు వరకు నీరు నిలిచింది. కొత్త టాంక్ బండ్ కొట్టుకు పోయింది.

గ్రామీణ ఆరోగ్య కేంద్రం భవనాలు, హైస్కూల్, దాదాపు 200 యితర గృహాలు నీటిలో తేలియాడు తున్నవి దాదాపు నూరు ఎకరాల పరిపైరు పూర్తిగా నాశనమైంది.

50 వేల రూపాయల వరకు నష్టం జరిగి వుంటుందని అంచనా.

భీమవరం తాలూకాలో పైరులకు నష్టం

భీమవరం, అక్టోబర్ 25—గత మూడు రోజులనుంచి కడుతున్న వర్షం, గాలివల్ల భీమవరం తాలూకాలో నిలువమీదవున్న వరి పంటలు 50 శాతం నష్టమైనవి. పాలు పోసుకుంటున్న సమయంలో వర్షం కురిసినందున పంటలు బొల్లు ఏర్పడడానికి సావకాశమున్నది.

మిగిలిన పంటలు గాలికి పడిపోయినవి రైతులు నిశ్శేషంగా పెట్టుబడి పెట్టడంవల్ల బాగా ఆందోళన చెందుతున్నారు. మొన్న కూడా కుండపోతగా వర్షం కురిసింది. నిన్న ఉదయం వర్షపాతం 6 23 సెంటిమీటర్లు వున్నది.

నిన్న తెల్లవారుజామున ఈ ప్రాంతంలో పెద్ద పిడుగు పడింది. ఇంకా ఆకాశం మార్పు చెందలేదు.

బొంబాయి మార్కెట్

ఆముదం	165-50
వేరుశనగ	217 37
అవిసె గింజలు	86-12
పత్తి గింజలు	98-00

రాజమండ్రి రైల్వేస్టేషన్ అభివృద్ధి

సలహా సంఘం సమావేశంలో డివిజనల్ సూపరింటెండెంట్ వివరణ

రాజమండ్రి, అక్టోబర్ 25—పది లక్షల రూపాయలకు పైగా ఖర్చుతో నిర్మిస్తున్న డిసెల్‌కారుషెడ్ నిర్మాణం పూర్తికావస్తున్నది, కొత్త పార్సెల్ ఆఫీసుకు డిసెంబర్ లోగానే పునాదులు వేయడం జరగగలదని దక్షిణ రైల్వే విజయవాడ డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ పి ఆర్. చోప్రా రాజమండ్రి స్టేషన్ అభివృద్ధి సలహా సంఘం సమావేశంలో మాట్లాడుతూ వివరించారు.

గోదావరి రైల్వే స్టేషన్ వద్దనున్న లెవెల్ క్రాసింగ్ దగ్గర సైకిళ్ళు పోవడానికి కూడా వీలుగా కాలిబాట మంజేసిన త్వరలో నిర్మింపబడనున్నట్టు కూడా ఆయన చెప్పారు.

విజయవాడ డివిజన్‌లోని స్టేషన్‌లలో ప్రయాణీకులకు షెల్టర్లు ఏర్పాటు చేయడానికి దాదాపు మూడు లక్షల రూపాయలు కేటాయించినట్టు శ్రీ చోప్రా తెలియజేశారు

విజయవాడ రాజమండ్రి, బిట్రగుంటలలో ఇంగ్లీషు బోధన భాషగాగల పాఠశాలలను హైస్కూల్స్‌గా మార్చాలనే ఆలోచన వున్నట్టు, అందుకు పథకాన్ని రూపొందిస్తున్నట్టు ఆయన చెప్పారు.

గోదావరి స్టేషన్‌లో క్లోక్‌రూమ్ సౌకర్యాలు కలిగించడానికి రైల్వేశాఖ ఆమోదించినట్టు ఆయన వెల్లడించారు.

రాజమండ్రి స్టేషన్‌లో హెచ్చు తరగతి ప్రయాణీకులకు వెంటనే రిఫ్రెషింగ్ రూమ్స్ ఏర్పాటు చేయాలని శ్రీ ఎన్. శేషగిరిరావు విజ్ఞప్తి చేశారు.

1965-66లో గోదావరిస్టేషన్‌లో మూడు డబుల్ బెడ్ రూమ్సు, మూడు సింగిల్ బెడ్ రూమ్సు నిర్మించాలనే ప్రతిపాదన వున్నట్టు శ్రీ చోప్రా వెల్లడించారు

గోదావరి స్టేషన్‌లో రెండు ప్లాటుఫారాల మధ్యగల ఓవర్ బ్రిడ్జిపై ప్రయాణీకులకు అవరోధంగావున్న విక్రయశాళ్ళ బెడదను తొలగించడానికి, రైల్వే సిబ్బంది తగిన శ్రద్ధ గైకొనాలని శ్రీ ఎం. హనుమంతరావు విజ్ఞప్తి చేశారు.

విక్రయశాళ్ళ బెడదను తొలగించడానికి ఆర్ పి.ఎఫ్. ఆకస్మికంగా దాడులు జరుపుతుందని, ఈ విషయంలో రైల్వే సిబ్బందికి కూడా తగిన సూచనలు యివ్వడం జరిగిందని శ్రీ చోప్రా తెలియజేశారు.

మెయిల్‌కు తగిలించే రేణిగుంట పెట్టెను తిరుపతి ప్రయాణీకులకు మాత్రమే ప్రత్యేకంగా కేటాయించాలనే శ్రీ ఎం. హనుమంతరావు గారి విజ్ఞప్తికి సమాధానమిస్తూ శ్రీ చోప్రా ఆ విషయం ఆలోచించబడగలదన్నారు.

బులియన్ మార్కెట్

వెండి 1 కిలో గ్రా	232-00
,, 10 గ్రా	2-35

కాకినాడలో క్రికెట్ పోటీ

విశాఖపట్నం జట్టుపై తూర్పు గోదావరి జిల్లా జట్టు విజయం

కాకినాడ, అక్టోబర్ 25—తూర్పు గోదావరి జిల్లా క్రికెట్ అసోసియేషన్ జట్టు విశాఖపట్నం జిల్లా క్రికెట్ అసోసియేషన్ జట్టు మధ్య 20 వ తేదీన అక్కడ ఏ ఆర్ కళాశాల గ్రౌండ్స్‌లో క్రికెట్ పోటీ జరిగింది.

పోటీకి జిల్లా కలెక్టర్ డాక్టర్ రాం. కె పేపా ప్రారంభోత్సవం చేశారు. తూర్పు గోదావరి జట్టు స్కిప్పర్ శ్రీ కె. గోపన్న టాస్ గెలుచుకొనారు

శ్రీయుతులు గోపన్న (శాస్త్రి అడగాడు) రమణయ్యార్తి రాధారమణ ప్రతిభావంతంగా ఆడారు. తూర్పు గోదావరి జిల్లా జట్టు విజయం సాధించింది.

స్కోర్ వివరాలు: తూర్పు గోదావరి జిల్లా క్రికెట్ అసోసియేషన్ జట్టు ఆరు వికెట్లకు 151 పరుగులు చేశారు. (కె గోపన్న 48 రమణమూర్తి 37. రాధారమణ 26 ఎల్. హెచ్ రాజు 17,కు రెండు, గోపాలన్ 30 కి రెండు.)

విశాఖపట్నం జట్టు: అయిదు వికెట్లకు 94 పరుగులు (గోపాలన్ 20, భావన్ 22 కు రెండు, పార్థసారథి 32 కు మూడు).

అంతర్ యూనివర్శిటీ వాలీబాల్ పోటీలు

వాల్తేరులో నవంబర్ 25 వ తేదీన

వాల్తేరు, అక్టోబర్ 25— అంతర్ యూనివర్శిటీ దక్షిణ మండలం వాలీబాల్ పోటీలు నవంబరు 18 వ తేదీన ఇక్కడ ఆంధ్ర యూనివర్శిటీ గ్రౌండ్స్‌లో ప్రారంభమవుతాయి.

అఖిల భారత అంతర్ యూనివర్శిటీ వాలీబాల్ సైనల్ పోటీలు నవంబర్ 25 వ తేదీన ఇక్కడ జరుగుతాయి

విజేతలకు శ్రీ సంజీవయ్య అభినందనలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 25— డి సి. ఎం. ఫుట్‌బాల్ పోటీలలో విజేతలైన ఇ. ఎం ఇ. (సికిందరాబాద్) జట్టువారు నేడు అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యను కలుసుకొన్నారు.

ఆటగాళ్ళను ఢిల్లీ జర్నలిస్టు శ్రీ లంకసత్యం, శ్రీ సంజీవయ్యకు పరిచయంచేశారు. పంజాబ్ పోలీసు జట్టుపై విజయం సాధించినందుకు ఇ ఎం. ఇ. జట్టును శ్రీ సంజీవయ్య అభినందించారు.

ఇంద్రకీలాద్రిపై ఫిలిం షూటింగ్

మద్రాసు అక్టోబర్ 25—విజయవాడలో కృష్ణానదీ తీరానగల ఇంద్ర కీలాద్రిపై "తిరుపతిగిరి మహిమ" అనే డాక్యుమెంటరీ చిత్రాన్ని తీయనున్నారు.

ఆంధ్ర పదేశ్ ప్రభుత్వం ఆదేశానుసారం ఎన్ కళ్యాణరావు అండ్ కో (మద్రాసు) వారు దసరా సందర్భంలో విజయదశమి నవరాత్రులను 26, 27 తేదీలలో ఫిలిం తీస్తారు. దీనికి దర్శకుడు, నిర్మాత శ్రీ ఎన్. దుర్గారావు, ఫొటోగ్రఫీ శ్రీ జి. కె. కట్టి.

మంత్రి శ్రీ శివరామప్రసాద్ పర్యటన కార్యక్రమం

హైదరాబాద్, అక్టోబర్ 24 — రాష్ట్ర ఆరోగ్య మంత్రి శ్రీ ఎన్. ఆర్. వై. శివరామప్రసాద్ 25 వ తేదీన ఇక్కడ నుంచి విమానంలో బయలుదేరి మదాసు వెడతారు.

మద్రాసు నుంచి 27 తేదీ ఉదయం మెయిల్‌లో విజయవాడ వెడతారు. అదేరోజు అక్కడ జరిగే కవకర్గ నాట్యకళాసమితి వార్షికోత్సవానికి అధ్యక్షత వహిస్తారు.

28 వ తేదీన విజయవాడ నుంచి బయలుదేరి గుంటూరు వెళ్లి అదేరాత్రి తిరిగి విజయవాడ చేరుకుంటారు.

29 వ తేదీన తోట్లవల్లూరు పంచాయతీ సమితి ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహిస్తారు. అక్కడనుంచి 30 వ తేదీకి రాజధాని చేరుకొంటారు.

30 తేదీ కారులో బయలుదేరి నిజామాబాదు వెళ్లి అక్కడ జరిగే జిల్లా పరిషత్తు సమావేశంలో పాల్గొంటారు

31 తేదీన నిజామాబాద్ నుంచి నిర్మల్ వెడతారు. తిరిగి అదేరాత్రి హైదరాబాద్ చేరుకొంటారు.

రబ్బరు డిపో మేనేజరు శ్రీ గోపీనాథ్‌కు వీడ్కోలు

విజయవాడ, అక్టోబరు 25— ఇండియా టైరు, రబ్బరు కంపెనీ డిపో మేనేజరు శ్రీ యం, గోపీనాథ్, ఇక్కడ నుంచి మదాసు రబ్బరు ఫ్యాక్టరీ అసిస్టెంటు డిస్ట్రిక్టు మేనేజరుగా నియమితులై బెంగళూరు వెడుతున్న సందర్భంలో స్థానిక కేరళ క్లబ్‌వారు మొన్న రాత్రి వీడ్కోలు విందు ఏర్పాటు చేశారు.

స్థానిక కేరళ ప్రముఖులు ఈ విందుకు హాజరయ్యారు.

కాల్దార్ మనోహర్ శిష్య బృందం కథక్‌లి నృత్య ప్రదర్శనం జరిపారు.

క్రీడాభిరామం

పంజాబ్ పోలీసు జట్టుపై ఇ. ఎం. ఇ. విజయం

ఢిల్లీ క్లాత్‌మిల్స్ ఫుట్‌బాల్ పోటీ ఫలితాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 25—

డి. సి ఎం. ఫుట్‌బాల్ ఫైనల్స్‌లో సికిందరాబాద్ ఇ. ఎం. ఇ. జట్టు పంజాబ్ పోలీసు జట్టును 3—1 తేడాతో ఓడించింది.

ఈ ఫైనల్స్ పోటీ మొన్న ప్రారంభమై రిగి నిన్న ఆడారు. ఈ పోటీలో ఇ ఎం ఇ. జట్టు ప్రతిభావంతంగా ఆడింది. ఇ ఎం. ఇ జట్టు గోలుచేసిన ప్రతిసారి తాముకూడా గోలుచేయాలని పంజాబ్ పోలీసులు గట్టిగా కృషి చేశారు. కాని ఫలితం లేకపోయింది

ఇ. ఎం. ఇ. జట్టు రెండు గోలులు చేసే వరకు పంజాబ్ పోలీసు జట్టు ఒక్కగోలు కూడా చేయలేదు. ఆట మొదటిసగం పూర్తయేసరికి ఇ ఎం ఇ జట్టు 2, పంజాబ్ పోలీసు జట్టు ఒక గోలు చేశాయి.

రెండవ సగంలో ఇ. ఎం. ఇ. మరొక గోలు చేయగా పంజాబు జట్టు ఒక్కగోలు కూడ చేయలేకపోయింది.

ఇ.ఎం.ఇ. ఆటగాళ్ల పేర్లు: ఎరుదినాథన్, త్రిలోక్‌సింగ్, రెబెలో, విన్సెంట్ పాల్, ముంతాజ్ హుస్సేన్, దొరైషింగమ్ శ్రీనివాసన్, విలియమ్స్, రామస్వామి, థమ్సాల్, జయరామన్.

పంజాబ్ పోలీసు; హరజిత్ సింగ్, బంత్‌సింగ్, గురుచరణ్‌సింగ్, స్వర్ణసింగ్, జోగీందర్‌సింగ్, రామ్‌దేవ్, కిర్పిత్‌సింగ్, దిల్‌బాగ్‌సింగ్, అర్జున్‌సింగ్, సింగారాసింగ్, కల్వంత్‌సింగ్.

హాకీ పోటీలో పోలెండ్‌పై ఇండియా గెలుపు

కటోవైస్ (పోలెండ్), అక్టోబర్ 25— నిన్న ఇక్కడ జరిగిన హాకీ పోటీలో ఇండియా పోలెండ్‌ను 2-1 తేడాతో ఓడించింది. ఆట సగభాగం పూర్తి అయ్యే సరికి ఇండియా ఒక గోలు చేసింది.

ఇండియా జట్టులో హర్విందర్, తరమ్ సింగ్‌లు చెరి ఒక గోలు చేశారు.

గత మంగళ వారం నాడు వార్సాలో జరిగిన పోటీలో కూడా ఇండియా పోలెండ్‌ను 2-1 తేడాతో ఓడించింది.

ఇంటర్ యూనివర్శిటీ బాడ్‌మింటన్ పోటీలు

కాన్పూర్, అక్టోబరు 25—ఇంటర్ యూనివర్శిటీ (ఉత్తరమండల) బాడ్‌మింటన్ పోటీలో పంజాబ్ యూనివర్శిటీ భాగల్పూరును 3-0తో ఓడించి రెండవ రౌండులో ప్రవేశించింది.

స్కోర్: 15-3, 15-7.

విజయవాడ క్రికెట్:

కృష్ణా సిమెంట్ జట్టు గెలుపు

విజయవాడ, అక్టోబర్ 25—గత ఆదివారంనాడు జరిగిన ఒక క్రికెట్ పోటీలో కృష్ణా సిమెంట్ వర్క్స్ జట్టు రైల్వే ఇన్‌స్టిట్యూట్ జట్టును ఆరు వికెట్ల తేడాతో ఓడించింది.

రైల్వే జట్టులో రెండవ వికెట్ జంట శివస్వామి, భరద్వాజలు 55 పరుగులు. సిమ్మెంట్ వర్క్స్‌లో షెనాయి, శేషాద్రి 70 పరుగులు చేశారు.

బౌలింగ్‌లో సిమెంట్‌వర్క్సు జట్టుకు చెందిన షెనాయి, నరసింహన్‌లు చెరినలుగు వికెట్లు సంపాదించారు.

స్కోర్: రైల్వే ఇన్‌స్టిట్యూట్ 101 (శివస్వామి 49), కృష్ణా సిమెంట్‌వర్క్సు నాలుగు వికెట్ల నష్టానికి 102 పరుగులు.

కొత్తగూడెంలో ఆటల పోటీలు

31 వ తేదీనుంచి ప్రారంభం

కొత్తగూడెం, అక్టోబర్ 25— తృతీయ ఆంధ్రప్రదేశ్ నేతాజీ ఆటల పోటీలు ఈ నెల 31 వ తేదీ నుంచి ఇక్కడ ప్రారంభమౌతాయి, ఇక్కడ ఫుట్‌బాల్, వాలీబాల్, కబడ్డీ, బాడ్‌మింటన్, టేబిల్ టెన్నిస్ పోటీలు జరుగుతాయి.

ఫుట్‌బాల్ 14, వాలీబాల్ 15, కబడ్డీ - 12, బాడ్‌మింటన్ 14 టేబుల్ టెన్నిస్ పురుషుల సింగిల్స్ 29, పురుషుల డబుల్స్ 16 పాల్గొంటున్నారు.

ఈ పోటీలలో పాల్గొనేవారికి భోజన, వసతులను కల్పిస్తున్నారు.

అంతర్ రైల్వేమండల వాలీబాల్ పోటీలు

గౌహతి, అక్టోబర్ 25—అంతర్ రైల్వే మండల వాలీబాల్ పోటీలు పాండూ వద్ద ఈశాన్య సరిహద్దు రైల్వే స్టేడియంలో నవంబర్ రెండవ తేదీ నుంచి ప్రారంభమౌతాయి

విజయవాడలో వ్యాయామ ప్రదర్శనం

శ్రీ దండమూడి రాజగోపాల్ జన్మదినోత్సవం సందర్భంలో

విజయవాడ, అక్టోబర్ 25— ప్రఖ్యాత వ్యాయామవేత్త శ్రీ దండమూడి రాజగోపాల్ జన్మ దినోత్సవం సందర్భంలో ఇటీవల స్థానిక శ్రీ రాజగోపాల్ వ్యాయామ కళాశాలలో క్రీడోత్సవాలు నిర్వహించబడినవి ఆంధ్ర పదేశ్ నందలి అన్ని ప్రాంతములనుంచి పోటీదారులు పాల్గొన్నారు.

శ్రీ చెన్నుపాటి రామకోటయ్య (ఎం. ఎల్ ఏ) అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ పి. జగన్మోహన్ బహుమతి ప్రదానం చేశారు.

శ్రీ రామకోటయ్య వ్యాయామ కళ ప్రాముఖ్యాన్ని వివరించి శ్రీ రాజగోపాల్ కార్యదీక్షను ప్రశంసించారు. శ్రీ జగన్మోహన్ వ్యాయామం అవశ్యకము, తమ అనుభవాలను వివరించారు.

అర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ యు శ్రీమన్నారాయణరావు స్వాగతం చెప్పారు. శ్రీ గ్రంథి వీరభద్రగుప్త వ్యాయామకళను గురించి ప్రసంగించారు.

శ్రీ రాజగోపాల్ ప్రసంగిస్తూ తాను సినిమా రంగమునందు ప్రవేశించినప్పటికి వ్యాయామ రంగాభివృద్ధికి సర్వశక్తులను వినియోగిస్తానని అన్నారు.

ఈ క్రిందివారు గెలుపొందారు:

వెయిట్ లిఫ్టింగ్: శ్రీ మాదు మెకచేశ్వరరావు (విజయవాడ), శరీర సౌష్ఠవము: శ్రీ యం. ఎల్. యన్. శంకరరావు (విజయవాడ), దండీలు: శ్రీ సిహెచ్. చెన్నయ్య (గుంటూరు), బస్కీలు: శ్రీ పి. అప్పారావు (గుంటూరు) జిమ్నాస్టిక్స్: శ్రీ నరసింహులు (హైదరాబాద్).

భోపాల్ అక్టోబర్ 25 — వన్నాలో జరిగిన 690 వజపు తనకలు వన్నా కలెక్టర్ కార్యాలయంవద్ద ఈ నెలలో వేలం జరిగినట్టు తెలియవచ్చింది

ఈ వజపు తునకల బరువు 608 క్యారెట్‌లు. వీటి మొత్తం విలువ 7 42 లక్షల రూపాయలని అంచనా వేశారు.

ఈ మొత్తంలో మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి రాయల్టీ కింద 1 48 లక్షలు చెల్లించబడుతుంది.

నిర్యాణము

పైలవరం గ్రామ పంచాయతీ సమితిలో గ్రామసేవికగా కొండపల్లిలో పనిచేయుచున్న (లేటు కాసంశెట్టి రంగయ్యగారికుమార్తె S.అంజమ్మ దిన 22-10-63 మంగళవారం రాత్రి 12 గంటలకు స్వర్గస్థురాలైనది అని తెలుపుటకు చింతించుచున్నాము.

ఇట్లు, తల్లి, కాసంశెట్టి రాఘవమ్మ.

1/63-64 తేదీ 21-10-63.

టెండరు నోటీసు

నగరం పంచాయతీ సమితి

ఈ దిగ